సీపీఐ(ఎం)ఆర్థిక సాయం



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం
మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సానుభూతిపరుడు పిట్ట సాలయ్య(60) అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబానికి పుట్టపాక గ్రామ శాఖ మంగళవారం రూ. రూ.10 వేల ఆర్థిక సాయం పార్టీ సీనియర్ నాయకులు దొంతగోని పెద్దలు, గ్రామ శాఖ కార్యదర్శి పిట్ట రాములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు మర్రి వసంత,ఆ పార్టీ నాయకులు కొంగరి మారయ్య, పంకర్ల యాదయ్య కేసిరెడ్డి యాదవ రెడ్డి శివశట్టి బాలయ్య,పిట్ట గాలయ్య పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

బుధవారం 18 జనవరి 2023

నేడు యాదగిరిగుట్టకు ముగ్గురు సీఎంలు, మాజీ సీఎం రాక

నవతెలంగాణ -భువనగిరిరూరల్
నే యాదగిరిగుట్టకు ముగ్గురు రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, ఢిల్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ రానున్నారని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.30 గంటలకు యాదగిరిగుట్ట చేరుకుంటారని, శ్రీ లక్ష్మి నరసింహ్మ స్వామి వారిని దర్శించుకొని తిరిగి మధ్యాహ్నం 12.30 గంటలకు బయలుదేరి వెళతారని తెలిపారు.

కంటి వెలుగుకు సర్వం సిద్ధం

- నేటి నుండి రెండో విడుతకు శ్రీకారం
- 19నుంచి జిల్లాలో 18 లక్షల మందికి పరీక్షలునిర్వహించనున్న వైద్యులు
- 74 బృందాలతో 100 రోజుల పాటు నిర్వహణకు ప్లాన్



రాష్ట్రంలోని ప్రజల కంటి సమస్యలను దూరం చేయాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ రెండో విడుత కంటివెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నేడు సీఎం కేసీఆర్ ఖమ్మం ప్రారంభించనున్నారు.19 నుంచి జిల్లాలో కంటివెలుగు సేవలు ప్రారంభించనున్నారు. కంటివెలుగుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో 74 ప్రత్యేక బృందాలతో 100 రోజుల పాటు పరీక్షలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.

నవతెలంగాణ -నల్లగొండ
రెండో విడుత 'కంటి వెలుగు'కు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. జీవన శైలిలో వచ్చిన మార్పులతో ఏటేటా కంటి సమస్యలు పెరుగుతున్నాయి. దీనిని గుర్తించిన సీఎం కేసీఆర్ 2018లో ప్రయోగాత్మకంగా కంటి వెలుగుకుశ్రీకారం చుట్టి కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సలు చేయించారు. తొలివిడుతలో నల్లగొండ జిల్లాలోని 844 గ్రామపంచాయతీల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా 7,57,955 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 1,23,193 మందికి కండ్లద్దాలు పంపిణీ చేశారు. వీటితో పాటు కంటి పొర, ఇతర సమస్యలతో బాధపడుతున్న మరో 75,306 మందికి ఆపరేషన్ చేయించారు. అప్పట్లో ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగపడింది. దీంతో మరోసారి కంటి వెలుగు ప్రారంభించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.నేటి నుంచి రెండో విడుత కంటి వెలుగు ప్రారంభించేందుకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఈ సారి జిల్లాలో 74 బృందాల ద్వారా 18 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించనున్నారు. ఇప్పటికేకలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహించారు. కంటి వెలుగు శిబిరాలకు ప్రతి రోజూ క్యాంపు వద్దకు జనం వచ్చేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని, శిబిరాల వద్ద రద్దీ ఏర్పడకుండా కొంతమంది ఉదయం మరికొంతమంది మధ్యాహ్నం వేళల్లో ప్రజలు వచ్చేలా ప్రణాళిక చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలకు కంటి వెలుగు కార్యక్రమం పట్ల అవగాహన కల్పించేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని,వైద్య ఆరోగ్య శాఖ తో పాటు అన్ని శాఖల అధికారులు సంపూర్ణ సహకారం అందించి శిబిరాలకు తరలించాలని ఆలేశించారు. ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు చేయాలనే ఉద్దేశంతో గ్రామాల వారీగా వివరాలను సేకరించారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి కళ్లద్దాలు అందజేయనున్నారు. ఆపరేషన్ అవసరమైన వారిని జిల్లా కేంద్ర ప్రాంతీయ కంటి దవాఖానకు రెఫర్ చేయనున్నారు.

అన్ని ఏర్పాట్లు చేశాం

అనిమల్ల కొండలరావు డీఎంహెచ్ఓ నల్లగొండ



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. 74 బృందాలతో 222 మంది సిబ్బంది పరీక్షలు నిర్వహించేలా ఏర్పాట్లు చేశాం. ప్రతీ పీహెచ్‌సీ పరిధిలోనూ కంటి వెలుగు బృందాన్ని ఏర్పాటు చేయడంతో పాటు అదనంగా మరో రెండు బృందాలను సిద్ధం చేశాం. ప్రత్యేకంగా ప్రోగ్రాం అధికారిని నియమించి ప్రభుత్వ విధి విధానాల ప్రకారం అసౌకర్యం కలుగకుడా పరీక్షలు నిర్వహిస్తాం.

ముగ్గులతో సమాజానికి మంచి సందేశాలు

- 45వ వార్డులో ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం
- విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట
ముగ్గుల పోటీలతో సూర్యాపేట మహిళల్లో చైతన్యం వెల్లివిరిసిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం స్థానిక 45వ వార్డులో పద్మశాలి యువజన సంఘం, జీ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా సమాజానికి మంచి సందేశాలు అందించేలా ముగ్గులు వేసిన మహిళలు అభినందనీయులని కొనియాడారు. మహిళలు ముగ్గులు చాలా వరకు సైనికులకు, రైతులకు ప్రోత్సాహాన్ని అందించేలా వేయడం జరిగిందన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు కొనసాగాలని ఆకాంక్షించారు.మహిళల సంతోషాన్ని రెట్టింపు చేసేలా ఉత్సాహాన్ని ఇచ్చేలా ముగ్గుల పోటీలను ఏర్పాటు చేయడంతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను అందజేసిన కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్‌ను మంత్రి అభినందించారు.రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ముగ్గుల పండుగగా సంక్రాంతి పండుగను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ముగ్గులు మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని అన్నారు. సంక్రాంతి ముగ్గుల పోటీల వల్ల మహిళల సృజనాత్మకతతో పాటు ఆరోగ్యం మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. రంగు రంగులతో వేసిన ముగ్గులు సాంప్రదాయం ఉట్టిపడుతుందని ముగ్గులు వేసిన మహిళలు అభినందనీయులని ప్రశంసించారు.అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలైన మొదటి బహుమతి పొందిన కొత్త భార్గవి, రెండో బహుమతి పొందిన దేవర్శెట్టి సుగుణ, మూడవ బహుమతి పొందిన మొండికత్తుల వసుంధర, నాలుగవ బహుమతి పొందిన యనమల్ల ప్రవల్లిక, ఐదవ బహుమతి పొందిన వెంపటి మాధవి, ఆరవ బహుమతి పొందిన పులి హైమావతిలతో పాటు 15 మందికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీల నిర్వాహకులు గండూరి పావని కృపాకర్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి ప్రకాష్, గండూరి కృపాకర్, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు అప్పం శ్రీనివాస్, మిట్టగోల యుగంధర్, పిషిక వీరయ్య, లైన్స్ క్లబ్ సభ్యులు నూకల మధుసూదన్ రెడ్డి, నూకల వెంకట్ రెడ్డి, మిర్యాల కృష్ణమూర్తి, కొండపల్లి లక్ష్మారెడ్డి, రాచకొండ శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, తెరటపల్లి సతీష్, బజ్జూరి శ్రీనివాస్, న్యాయ నిర్ణేతలు డాక్టర్ దుర్గాబాయి, న్యాయవాది రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



అనుమానాస్పద స్థితిలో బాలిక మృతి

- లైంగికదాడిచేయడం వల్లే మృతి చెందిందని పోలీసులకు ఫిర్యాదు
- నిందితులపై నిర్భయ కేసు పెట్టాలని మృతురాలి బంధువులు వివిధ పార్టీల ఆధ్వర్యంలో ధర్నా



నవతెలంగాణ దేవరకొండ
అనుమానాస్పద స్థితిలో బాలిక మృతి చెందిన సంఘటన దేవరకొండ పోలీస్ డివిజన్ పరిధిలోని పీఏపీపల్లి మండలం అంగడిపేటలో చోటుచేసుకుంది. లైంగికదాడి చేయడం వల్లనే తమ కూతురు చనిపోయిందని మృతురాలి తల్లిదండ్రులు అంగడిపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముగ్గురు వ్యక్తులు గ్యాంగ్ రేప్ చేయడం వల్లనే బాలిక మృతి చెందిందని రేప్ చేసిన వ్యక్తులపై నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేయాలని మృతిరాలు బంధువులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. పోలీసులు, మృతురాలు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ...నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం మైలాపురం గ్రామానికి చెందిన దొంతం యాదగిరి నాగమణి దంపతులకు కుమారుడు కూతురు ఉన్నారు. కూతురు కావ్య(15) హైదరాబాదులో పదవ తరగతి చదువుకుంటుంది. సంక్రాంతి పండుగ సందర్భంగా కావ్య అమ్మమ్మ గారి గ్రామమైన పీఏపల్లి మండలం వడ్డెర గూడెం వచ్చింది. అదే గ్రామానికి చెందిన దిలీప్‌తో కావ్యకు పరిచయం కాగా నిత్యం వీరిద్దరూ ఫోన్లో చాటింగ్ చేసుకున్నారు. సినిమాకి వెళ్లడానికి వడ్డెర గూడ గ్రామానికి చెందిన శివ ,నరేష్, అంగడిపేట స్టేజి వద్ద దింపాలని కావ్య కోరగా కారులో వాళ్లు అంగడిపేట స్టేజి వద్ద దింపి వెళ్లిపోయారు. దిలీప్‌కు ఫోన్ చేయగా వచ్చి కావ్యను బట్టల షాపుకు తీసుకెళ్లాడు. అనంతరం కావ్యకు పిడుసు రావడం, తీవ్ర రక్తస్రావం కావడంతో స్పృహ తప్పి పడిపోయింది. దీంతో దిలీప్ భయంతో శివ ,నరేష్, లకు ఫోన్ చేయగా వాళ్ళు వచ్చి కారులో అంగడిపేట లోని ఆర్ఎంపి డాక్టర్ వద్దకు తీసుకెళ్లారు. డాక్టర్ పరిశీలించగా కావ్య మృతిచెందింది తెలపడంతో వెంటనే దిలీప్ అంగడిపేట పోలీసులకు లొంగిపోయినట్లు తెలిపారు. బాలిక మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ముగ్గురు లైంగికదాడి చేయడంతోనే మృతి చెందిందని కావ్య తండ్రి యాదగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలికపై లైంగికదాడికి పాల్పడిన వారిపై నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేయాలని బంధువులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు ,బాలిక మృతి పై ఉన్న అనుమానాలపై విచారణ చేపట్టి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పి. నాగేశ్వరరావు, సీఐ. రవీందర్, తెలిపారు .బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై వీరబాబు తెలిపారు.

తడి, పొడి విధానం ఎంతో ఉత్తమం

నవతెలంగాణ-మునగాల
తడి,పొడి పద్ధతిలో వరి సాగు చేయడం రైతులకు ఎంతో ఉత్తమమని మునగాల సర్పంచ్ చింతకాయల ఉపేందర్ అన్నారు.మంగళవారం మునగాలలో స్వామి వివేకానంద గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వరి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి,పొడి సాగుకు చౌడుభూములు పనికిరావని తెలిపారు.ఈవిధానంతో 15నుం చి 30శాతం వరకు నీటి వినియోగం తగ్గుతుందని చెప్పారు.పంటలో దుబ్బు వ్యవస్థ బాగా మెరుగు పడుతుందని తెలిపారు.దోమపోటుతో పాటు చీడపీడల బారి నుండి తట్టుకుంటుందని తెలిపారు రైతులు ఈవిధానం ద్వారా వరి సాగు చేసి అధిక దిగుబడులు సాధించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోదాడ సూపర్వైజర్ టి.నాగమల్లయ్య మండల కోఆర్డినేటర్ వై.రామకృష్ణ, లక్ష్మణ్, రమేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

మానవజాతి ఉన్నంతవరకు కమ్యూనిస్టు పార్టీ ఉంటుంది

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు



నవతెలంగాణ-చిలుకూరు
మానవజాతి మనుగడ సాగినంతవరకు కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో జరిగిన దొడ్డానర్సయ్య 24వ వర్థంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు.గతంలో వివిధ పార్టీల నాయకులు కమ్యూనిస్టు పార్టీ పని అయిపోయిందని ఎంతో మంది మొరిగారన్నారు.వారంతా వివిధ పార్టీల్లో తలమునకలై జెండాలు మారుస్తూ జంపింగ్‌లు చేస్తూ పబ్బం కడుపుకుంటున్నారు తప్ప కమ్యూనిస్టు పార్టీ మాత్రం మొదటి నుండి నేటి వరకు ఇలాగే కొనసాగుతుందన్నారు.రానున్నకాలంలో అన్ని కమ్యూనిస్టు పార్టీల ఎర్రజెండాలు ఒకటై రాష్ట్రాన్ని చేజిక్కించుకుంటామన్నారు.కాలం మారుతున్న విధంగా పార్టీలు కనుమరుగైపోతున్నాయే తప్ప కమ్యూనిస్టు పార్టీ కనుమరుగైపోవడం లేదన్నారు.కేంద్రంలో బీజేపీ అతి ప్రమాదకర పార్టీగా ఎదుగుతుందన్నారు.అటువంటి పార్టీకి బుద్ధి చెప్పాలంటే ఒక కమ్యూనిస్టు పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు.పేదల కోసం దొడ్డా నర్సయ్య ఎన్నో త్యాగాలను చేసి పేద ప్రజలకు భూమి పంపిణీ చేసిన వ్యక్తి అన్నారు.తుపాకీ గుండ్లకు ఎదురు నిలబడి కమ్యూనిస్టు పార్టీని బతికించిన మహా గొప్పవ్యక్తి అన్నారు.అనంతరం ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ కోదాడ ప్రాంతంలో నేటి వరకు కమ్యూనిస్టు పార్టీలు చెక్కుచెదరకుండా అలానే కొనసాగుతున్నాయన్నారు.పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లావెంకటరెడ్డి, కేఆర్ఆర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ అందె సత్యం, రాష్ట్ర కార్యవర్గదర్శి సభ్యులు గన్నా చంద్రశేఖర్,స్వాతంత్ర్య సమరయోధులు దొడ్డా నారాయణరావు, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, ఎస్‌కె.సాహెబ్‌అలీ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చేపూరి కొండలు ,ఆంజనేయులు, సత్యం పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బీజేపీ ప్రభుత్వం

- కేసీఆర్ నాయకత్వం దేశానికి అవసరం
- చరిత్రను సృష్టించేలా ఖమ్మం బహిరంగ సభ
- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి



నవతెలంగాణ -ఆలేరుటౌన్
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18నబీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరారు. బీజేపీ పాలనతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఇక కాంగ్రెస్ కు చరిత్ర తప్ప,భవిష్యత్ లేదని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా యావత్ ప్రజానీకం మార్పు కోరుకుంటున్నారని, ఆ మార్పు బీఆర్ఎస్‌తోనే సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు కూడా బీఆర్ఎస్ కు మద్దతు తెలుపుతుండటం శుభ పరిణామమని తెలియజేశారు. ఈ తరుణంలో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ వెంట నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని,తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆవిర్భావించిన టిఆర్ఎస్ అనతి కాలంలోనే తన లక్ష్యాన్ని చేరుకుందని పేర్కొన్నారు. ప్రజా ఆశీస్సులతో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ కేవలం ఎనిమిదిన్నరేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణను నంబర్ వన్ గా నిలిచారన్నారు. మిషన్ కాకతీయ, ప్రాజెక్టుల నిర్మాణం, ఉచిత కరెంటు, నాణ్యమైన విత్తనాల పంపిణీ, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలకు రూప కల్పన చేసి వ్యవసాయాన్ని ఒక పండుగలా మార్చారని వివరించారు . ఒక వైపు పేద, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించేందుకు వందలాది గురుకుల పాఠశాలలు నెలకొల్పారని, అదే స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. కల్యాణ లక్ష్మీ, కంటి వెలుగు వంటి పథకాలు పేదల మనసును గెలుచుకుందని తెలిపారు. బీజేపీ తమ స్వార్థ ప్రయోజనాలకు మతాన్ని ఒక అస్త్రంగా వాడుకుంటూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ గా మారిందని పేర్కొన్నారు. పండించిన ధాన్యం కొనుగోలు చేయకుండా, సరైన మద్దతు ధర ఇవ్వకుండా రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు . నిరుద్యోగ సమస్యలను పట్టించుకోవడం లేదని, రాష్ట్రాలకు న్యాయంగా దక్కాల్సిన వాటాల పై గొంతెత్తుతే, ఈడీ, సీబీఐ వంటి సంస్థలతో దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు.దేశ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ ఖమ్మం గుమ్మం నుండి సమర శంఖం ఊదనున్నారని పేర్కొన్నారు.

వరిలోయాజమాన్య పద్ధతులు పాటించాలి



నవతెలంగాణ -కేతపల్లి
ప్రస్తుత యాసంగి సీజన్‌లో వరిలో యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ అధికారి బి.పురుషోత్తం అన్నారు. మండలంలోని ఇప్పలగూడెం గ్రామంలో ప్రస్తుత వరిలో ఎరువుల యాజమాన్యం గురించి (వివిధ దఫాలుగా నత్రజని ఎరువుల వాడకం) మంగళవారం రైతులకు సూచించారు. వరి పొలాలను విస్తరణ అధికారి వీరేష్ తో పాటుగా సందర్శించి ఎరువుల వాడకంలో తీసుకోవాల్సిన పద్ధతులను తెలియజేశారు. .ఎరువులు సూచించిన మేరకు పంట దశను బట్టి 60:24:16 కిలోల నత్రజని,భాస్వరం ,పోటాష్ వాడాలని. నత్రజని ఎరువులను సిఫారసు మేరకే వినియోగించాలని చెప్పారు.. నత్రజని ఎరువును 3 సమభాగాలుగా చేసి 1/3 భాగం విత్తిన 15-20 రోజులకు,మిగతా రెండు భాగాలూ పిలక దశలో చిరుపొట్ట దశలో వేసుకోవాన్నారు. ప్రస్తుతం వరిలో కాండంతోలుచు పురుగు గమనించటం జరిగింది,నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.పి. ఏ 2 గ్రా. మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. కార్యక్రమంలో రైతులు వినోద్, రామలింగయ్య, రాములు, జానయ్య, ఏఈఓ వీరేష్ పాల్గొన్నారు.

రైతాంగానికి వ్యతిరేకంగా నల్ల చట్టాలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ -చండూరు
కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగానికి నష్టం కలిగించే నల్ల చట్టాలను దొడ్డి దారిన పార్లమెంట్లో ప్రవేశ పెట్టే ప్రయత్నం చేస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం గట్టుప్పల మండల కేంద్రంలో ఆ పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం చాపల మారయ్య అధ్యక్షతన నిర్వహించారు .ప్రభుత్వాలు పేదలకు ఇచ్చే సబ్సిడీలను ఎత్తివేసేందుకు కేంద్రం విద్యుత్ సంస్కరణలు తేచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నప్పటికి కేంద్రం ఉచిత విద్యుత్ కు మంగళం పాడేందుకు రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాస్తోందన్నారు. దేశవ్యాప్తంగా మొత్తం రైతాంగానికి ఉచిత విద్యుత్ అందజేయాలన్నారు.పెరుగుతున్న ధరలు అదుపు చేయకుండా కేంద్రం నిత్యావసర సరుకుల చట్టం తెచ్చి పేదపై బారాలు మోపే కుట్ర చేస్తుందన్నారు. ధరల పెరుగుదల నియంత్రణ చట్టం చేయాలన్నారు. కనీస మద్దతు ధర చట్టం తెస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం ఏండ్ల తరబడిగా తాస్తారం చేస్తుందన్నారు.వెంటనే పార్లమెంటులో కనీస మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతు ఆత్మహత్యల నిరోధక చట్టం చేయాలన్నారు. మోడీ 8ఏండ్ల పాలనలో దేశ వ్యాప్తంగా 4.5లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. మునుగోడు నియోజక వర్గం లో జరిగిన ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. రైతు రుణ మాఫీ ని ఏకకాలంలో అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసినట్టే రవాణ రంగాన్ని నాశనం చేశేందుకు కుట్ర చేస్తుందన్నారు.కేరళ ప్రభుత్వ తరహా సంక్షేమ చట్టాలను అమలు చేయాలన్నారు.ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కట్ట నర్సింహ మాట్లాడుతూ బీజేపీ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వీర్యం చేసేందుకు హిందూ ముస్లిం ల మధ్య జరిగిన పోరాటంగా వక్రీకరిస్తుందన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటమన్నారు.నైజాం రాచరిక పాలన పై కమ్యూనిస్టులు చేసిన పోరాటమని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, కర్నాటి మల్లేష్, ప్రజానాట్య రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ్మ మండల కార్యదర్శి బొట్ట శివకుమార్, జేరిపోతుల ధనంజయ, మెగుదాల వెంకటేశం,కే రాములు,ఏ శ్రీను,కే. సుదాకర్,కే.నగేష్, వి.శ్రీశైలం, రబ్బని తదితరులు పాల్గొన్నారు.

వారం లోపు పనులు పూర్తి చేస్తాం

- డీఈఓ బొల్లారం భిక్షపతి



నవతెలంగాణ-మిర్యాలగూడ
త్వరలో మన ఊరు- మనబడి కార్యక్రమం కింద పనులు పూర్తయిన పాఠశాలలను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి తెలిపారు. స్థానిక ప్రాథమిక పాఠశాల షాబునగర్, ప్రకాష్ నగర్, మాలోత్ తండాలలో మన ఊరు-మనబడి కింద చేపట్టిన పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన పనులను వారంలోపు పూర్తి చేసి స్థానిక ప్రజాప్రతినిధులతో ప్రారంభించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమమని పనులు పూర్తయిన వెంటనే ఇంజనీరింగ్ అధికారులు ఎంబి రికార్డ్ చేసిన పిదప వెంటనే నిధులు విడుదల చేస్తున్నామని నిధులకు ఎటువంటి కొదవలేదని తెలిపారు. భవిష్యత్ తరాలకు అన్ని రంగులతో ఆధునిక సౌకర్యాలతో పాఠశాల అందుబాటులో ఉంచుటకు నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా అన్ని ప్రమాణాలు పాటించే విధంగా పనులు పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులు ఇంజనీరింగ్ అధికారులు తరచుగా పర్యవేక్షిస్తూ సూచనలు చేయాలని తెలిపారు. ప్రాథమిక పాఠశాల ప్రకాష్ నగర్ పనులు అనుకున్న సమయం కంటే ముందే పూర్తయిందని విద్యా ప్రాధిపతిగా పనులు పూర్తిచేసిన కౌన్సిలర్ రమావత్ కమిలి గారిని అభినందించారు. రాష్ట్ర అధికారులతో మాట్లాడి అప్పటికప్పుడే మిగిలిన నిధులు విడుదల అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం.బాలాజీనాయక్, పంచాయతీరాజ్ ఏఈ చిల్లంచర్ల ఆదినారాయణ, కౌన్సిలర్ రమావత్ కమీలి బింల నాయక్, సర్పంచ్ మలోత్ రవీందర్ నాయక్, ప్రధానోపాధ్యాయులు సారయ్య, వింధ్య పాల్గొన్నారు.

బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్



నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి
తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శమని దేవరకొండ శాసనసభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్ అన్నారు.మంగళవారం మన ఊరు మన ప్రభుత్వం మన పథకాలు కార్యక్రమంలో భాగంగా పీఏపల్లి మండలోని గుడిపల్లి,రోళ్ళకల్ గ్రామాలలో మంజూరైన రూ.40లక్షల అభివృద్ధి పనులతో పాటు గుడిపల్లి గ్రామంలో రూ.1.56 లక్షలతో నిర్మించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని, మిషన్ భగీరథ పథకం ద్వార ఇంటింటికి సురక్షితమైన తాగు నీరు అందించడం జరుగుతుందని,తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుదన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,పీఏసీఎస్ చైర్మెన్ యెల్గూరి వల్లప రెడ్డి,స్థానిక సర్పంచులు శీలం శేఖర్ రెడ్డి,లక్ష్మమ్మ,వైస్ ఎంపీపీ ఎ సరితా నర్సింహ్మ,బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తోటకురి పరమేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మునగాల అంజిరెడ్డి, సర్పంచులు,డి నరేందర్‌నాయక్,కదారి శ్రీనివాస్ యాదవ్,బీఆర్ఎస్ నాయకులు ఎస్.లచ్చిరెడ్డి,బి.సుధాకర్‌రెడ్డి,సీత శ్రీరాములు,ఆర్.చందునాయక్,యర్రయాదగిరి, బోడ్డుపల్లి మహేందర్,గోవింద్,ప్రభాకర్‌రెడ్డి,బోడ్డు పల్లి,తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

నవతెలంగాణ-నకిరేకల్

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని జెడ్పీటీసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని 15 మందికి మంజూరైన రూ.6 లక్షలు విలువచేసే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేని పేదవారు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, సహాయనిధి లబ్ధిదారులు పాల్గొన్నారు.





అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

2

బుధవారం 18 జనవరి 2023

మునుగోడు అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

నవతెలంగాణ-మర్రిగూడ

మునుగోడు అభివృద్ధి చెందాలంటే అది బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు.మంగళవారం మర్రిగూడ మండలంలోని తమ్మడపల్లి, తిరగండ్లపల్లి, అజ్జిలాపురం, కొండూరు, మర్రిగూడ, రాజపేట తండా,దామెర భీమనపల్లి, ఖమ్మగూడ, గ్రామాలలో ఎంజిఎన్ఆర్, ఈజీఎస్ నిధులచే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.2018 తర్వాత మునుగోడులో అభివృద్ధి శూన్యమని, మళ్లీ మునుగోడు ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుతోనే అభివృద్ధి పురుడు పోసుకుందన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్,ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మెన్ బాలం నర్సింహ, బీఆర్ఎస్ మండల, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ కార్మికుల పాదయాత్రను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ

గ్రామపంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కనీస వేతనం19 వేలు ఇవ్వాలని, పర్మినెంట్ ఇతర సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి19న పాలకుర్తి నుండి 28న హైదరాబాద్ వరకు పల్లె నుండి పట్నం పాదయాత్రను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నల్గొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు పోలే సాంబయ్య అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్యం మంచినీటి సరఫరా వీధిలైట్ల నిర్వహణ పన్నుల వసూలు అనేక రకాల పనులు చేస్తూ సేవలందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల కు వేతనాలు పెంచకుండా రూ.8500 వేతనంతో వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీనియార్టీతో సంబంధం లేకుండా ఐదు సంవత్సరాల సర్వీసున్న ప్రతి కార్మికుని పర్మినెంట్ చేయాలనే డిమాండ్ చేశారు.జిల్లాలో కార్మికులను సర్పంచులు కార్యదర్శులు వేధింపులకు గురి చేస్తున్నారని పంచాయతీతో సంబంధంలేని నర్సరీ ఇతర పనులు చేస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పై సమస్యల పరిష్కారం కోసం16 రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జిపి కార్మికుల పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య,జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, యూనియన్ జిల్లా నాయకులు ఎన్ నరసింహ, పి అంజయ్య,జి ఆశీర్వాదం, పి సర్వయ్య, ఏర్పుల సైదులు, రెడ్డి మల్ల యాదగిరి, ఎన్ అండాలు, రామలింగయ్య, సైదులు, వట్టిపల్లి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-దేవరకొండ

వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, దేవరకొండ ఏరియా వైద్యశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడ పి.వెంకట్రావు, కార్యదర్శి అమృతారావు డిమాండ్ చేశారు.మంగళవారం దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్‌లో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ శాఖ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా గ్రేస్ ఏ వాజలిన్, కార్యదర్శిగా కె.వెంకటేశ్వర్లు, కోశాధికారిగా కె.వీరబాబును ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ నవనీత తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీధర్‌నాయక్

నవతెలంగాణ-చందంపేట



యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దేవరకొండ నియోజకవర్గంలోని నేరేడుగొమ్ము మండలం గుర్రపుతండాకు చెందిన కేతావత్ శ్రీధర్‌నాయక్ ఎన్నికయ్యారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డికి, రాష్ట్ర ఇన్‌చార్జి సురభికి, ఖలీద్‌కు, రమేశ్‌బాబుకు, రాష్ట్రఉపాధ్యక్షురాలు,యువజన కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మెన్ ప్రవల్లికకు,నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి,సీఎల్పీ మాజీ నేత జానారెడ్డికి, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, టీపీసీసీ సభ్యులు నేనావత్ కిషన్‌నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

రైతుసంఘం సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-పెద్దవూర

తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి పెద్దవూర మండలంలోని నాయినవానికుంట గ్రామంలో సభ్యత్వ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.ఈసందర్భంగా సభ్యత్వ నందు పత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు అన్వేష్ శ్రీనివాస్,పరమెష్,శంకర్, పవన్, జాని, శ్రీకాంత్,సైదులు శివ, బిక్షం,ప్రశాంత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతమే ధ్యేయం

నవతెలంగాణ-నిడమనూరు

కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు అంకతిసత్యం అన్నారు.మంగళవారం మండలంలోని పార్వతీపురం, రాజన్నగూడెం గ్రామాల్లో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. మాజీ సీఎల్పీ నాయకులు కుందూరు జానారెడ్డి ఆదేశాల మేరకు పార్వతీపురం గ్రామ అధ్యక్షులుగా మన్నెపల్లి సత్యనారాయణను, ప్రధాన కార్యదర్శిగా సంకూరుదుర్గయ్యను,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా దుగ్గినబోయిన వెంకటసుబ్బయ్యన అలాగే మహిళా అధ్యక్షురాలుగా పంపన ధనలక్ష్మి,బీసీ సెల్ అధ్యక్షులు అంకతి గిరిని, గౌరవాధ్యక్షులుగా వంక వీరవెంకట సూర్యానారాయ, గొడతి సత్యనారాయణ, మద్దిపూడి రాంబాబును ఎన్నుకున్నారు. ఈ సదర్భంగా అయన మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత అభివృధి కీ నోచుకోలేదని తెలిపారు. కులాలను వర్గాలను చీల్చి పరిపాలన సాగిస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ అని ఆరోపించారు.కాంగ్రెస్ అధికారంలో చేపట్టిన అభివృద్ధి తప్ప జరిగిన అభ్యిద్ధి ఏమి లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో నందికొండ మట్టారెడ్డి, జిల్లా నాయకులు కొండా శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఊట్కూరు గ్రామ మొదటి సర్పంచ్ మృతి

నవతెలంగాణ-నిడమనూరు

మండలంలోని ఉట్కూరు పంచాయితి మొట్టమొదటి సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన తెరటిపల్లి లింగయ్య (97) సంవత్సరాలు అనారోగ్యంతో మంగళవారం అయన స్వగృహంలో మృతి చెందారు.1972 లో ఏర్పాటైన ఉట్కూరు గ్రామ పంచయతీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి అయన గెలుపొందారు.ఐదేండ్ల పాలనలో అయన గ్రామం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దారు. అనేక మంది నాయకులతో మంచి సఖ్యత కలిగిన నాయకుడిగా గ్రామంలో అందరికి అప్తుడిగా ఉన్న లింగయ్యకు భార్య కౌసల్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.అయన మరణ వార్త తెలుసుకున్న గ్రామసర్పంచ్ నర్సింగ్ విజయ్‌కుమార్, ప్యాక్స్ డైరెక్టర్ కేశబోయిన జానయ్యగౌడ్ గ్రామస్తులు అయన పార్థివదేహానికి నివాళు లర్పించారు.

'కంటి వెలుగు'ను విజయవంతం చేయాలి

- కంటిపరీక్షల కోసం తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకువెళ్లాలి
- శిబిరాల వద్ద అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి
- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఈ నెల 19 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించ నున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంను ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కంటి వెలుగు శిబిరాల నిర్వహణ పై మండల ప్రత్యేక అధికారులు,ఎంపీడీవోలు ఏపీవోలు, మండల వైద్య అధికారులు,తహశీల్దార్ లు,అంగన్వాడీ సూపర్ వైజర్ లతో జిల్లా కలెక్టర్ నియోజక వర్గాల వారీగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎటువంటి లోపాలు లేకుండా షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తూ ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు.జిల్లాలో మొత్తం 74 వైద్య బృందాలతో 100 పని దినాలలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో కంటి వెలుగు నిర్వహణకు అవసరమైన అన్ని పరికరాలు వైద్య బృందాలు సిబ్బంది అందుబాటులో ఉన్నారని, జిల్లాలో రూపొందించిన షెడ్యూల్ ప్రకారం ప్రతి ఇంటికి వారి గ్రామాలలో లేదా పట్టణ వార్డులలో కంటి వెలుగు శిబిరం నిర్వహించే తేదీ ,ప్రదేశం తదితర వివరాలు తెలియజేస్తూ ఆహ్వాన పత్రిక అందజేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నేడు ముఖ్య మంత్రి ఖమ్మం జిల్లా నుంచి లాంచనంగా కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, ముఖ్యమంత్రి ప్రారంభించిన అనంతరం జిల్లాలలో కంటి వెలుగు శిబిరాలు ప్రారంభమయ్యేలా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.కంటి వెలుగు శిబిరాలకు ప్రతి రోజూ క్యాంపు వద్దకు జనం వచ్చేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని, శిబిరాల వద్ద రద్దీ ఏర్పడకుండా కొంతమంది ఉదయం మరికొంతమంది మధ్యాహ్నం వేళల్లో ప్రజలు వచ్చేలా ప్రణాళిక చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలకు కంటి వెలుగు కార్యక్రమం పట్ల అవగాహన కల్పించేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని,వైద్య ఆరోగ్య శాఖ తో పాటు అన్ని శాఖల అధికారులు సంపూర్ణ సహకారం అందించి శిబిరాలకు తరలించాలని కలెక్టర్ సూచించారు.కంటి వెలుగు శిబిరాలకు వచ్చే ప్రజలు డాటా ఎంట్రీ నమోదు చేసేందుకు వీలుగా తప్పనిసరిగా ఆధార్ కార్డులు తెచ్చుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. కంటి వెలుగు శిబిరాల వద్ద ప్రజలకు అవసరమైన త్రాగునీరు, కుర్చీలు, టెంట్ తదితర ఏర్పాట్లు చేయాలని, వైద్య బృందాలు సకాలంలో ఉదయం క్యాంపులు ప్రారంభించాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి గ్రామ స్థానిక ప్రజాప్రతినిధులను కార్యక్రమం లో భాగస్వామ్యం చేయాలని, గ్రామంలో పారిశుధ్య నిర్వహణ ఆటోల ద్వారా వాయిస్ మేసేజి ,శిబిరాల షెడ్యూల్ గ్రామ పంచాయతీ,చౌక ధర దుకాణాల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా, డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ .కొండల్ రావు, డీఆర్‌డీఓ పీడీ డి కాళిందిని, డీపీఓ విష్ణువర్ధన్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు , వైద్యులు, ఎంపీ వోలు , పంచాయతీ సెక్రటరీ లు ఏపీవోలు , ఏపిఎం లు, అంగన్వాడీ సుపెరువైజర్లు, సీసీలు,ఆశాలు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



మతోన్మాదుల చేతిలో హత్యకు గురైన వేముల రోహిత్



నవతెలంగాణ-నల్లగొండ

వేముల రోహిత్ జాతి వివక్షతకు కుల వివక్షతకు గురికాబడి పరోక్షంగా మతోన్మాదుల చేతిలో హత్యకు గురయ్యాడని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు అన్నారు. రోహిత్ వేముల ఏడవ వర్ధంతిని సందర్భంగా మంగళవారం నల్లగొండ పట్టణంలోని జయశంకర్ విగ్రహం దగ్గర కేవీపీఎస్ తెలంగాణ విద్యావంతుల వేదిక ఎంఎస్పి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రోహిత్ చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించి మాట్లాడారు. యూనివర్సిటీలలో దళిత విద్యార్థులు స్వేచ్ఛగా అధ్యయనాన్ని కొనసాగి ంచాలంటే దళిత విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం విశ్వ విద్యాలయాలలో రోహిత్ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దళిత నాయకుడు గోలి ఏడుకొండలు, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బకరం శ్రీనివాస్, మాదిగ,తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి భిక్షమయ్య,మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి సైదులు, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శులు గాదే నరసింహ, బొల్లు రవీందర్, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బోగరి విజయకుమార్, గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న,మురళి, చారి తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థిని సన్మానించిన జానారెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం బోనోతుల గ్రామానికి చెందిన కొప్పుల శేఖర్ రెడ్డి లక్ష్మమ్మ దంపతుల కుమారుడు మహేందర్‌రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో ఎంబీబీఎస్ సీటు సాధించినందుకుగాను మంగళవారం మాజీ మంత్రి జానారెడ్డి విద్యార్థిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబంలో ఎంతో కష్టపడి చదివి మెడిసిన్ సీటు సాధించడం గర్వించదగ్గ విషయమన్నారు.ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.



నాణ్యమైన కంటి చికిత్స .. అందించడమే కంటి వెలుగు

- 8.45 ని.లకే వైద్య సిబ్బంది రిపోర్ట్ చేయాలి
- డీఎంఎచ్ఓ కొండల్ రావు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



తెలంగాణ ప్రభుత్వం బీదరికంలో ఉన్న ప్రజలకు సైతం నాణ్యమైన,అత్యాధునికమైన కంటి చికిత్స అందించేందుకు ప్రతిష్టత్మకంగా అమలు జరుపనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని మండలం వ్యాప్తంగా నార్కట్ పల్లి,అక్కినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 56,966 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించుందుకు గాను సర్వం సిద్ధమైంది. నార్కట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 35,783, అక్కేన పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 21,183 మందిని కంటి వెలుగు వైద్య పరీక్షల ద్వారా పరీక్షించునున్నారు. నేడు రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రారంభించనున్న అనంతరం 19 నుంచి మండలంలో 100రోజుల పాటు కార్యక్రమం నిర్వహించేందుకు వైద్యధికారులు సంసిద్ధులైన్నారు.

8.45 ని. లకే వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలి.

డి ఏం ఎచ్ ఓ కొండల్ రావు

మండలంలో 29 గ్రామ పంచాయతీ లలో నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమంను విజయవంతం చేసేందుకు ప్రతి బృందంలో 10 మంది ఉదయం గం.8.45 ని.లకే రిపోర్ట్ చేసి 9 గంటలకు కంటి పరీక్ష మొదటి పేరు ను అప్లోడ్ చేయాలని జిల్లా వైద్యధికారి కొండల్ రావు మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో వైద్యధికారులకు ఆదేశించారు.కంటి వెలుగు కార్యక్రమం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా వైద్య శాఖ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, మహిళ సమాఖ్య ల సామానవ్యం తో ప్రతి రోజు, ప్రతి బృందం లో 18 సంవత్సరాలు పై బడిన 75 మందికి కంటి పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో ముందస్తు ఆహ్వాన పత్రాలు అందజేసి కంటి పరీక్ష కేంద్రంకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని వైద్యధికారులు ఆదేశించారు. కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఇవ్వడం, కంటి అద్దాలు ఇచేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.

కంటి వెలుగుకు సర్వం సిద్ధం

అంధత్వన్నికి గురైన ప్రతి ఒక్కరికి కంటి వెలుగు అందించేందుకు నేటి నుండి ప్రారంభం అవుతున్న కంటి వెలుగు కార్యక్రమంను మండలంలోని నార్కట్ పల్లి,అక్కెనపల్లి ఆరోగ్యకేంద్ర పరిధిలో 56,966 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు కావాల్సిన కేంద్రాల ఏర్పాటు,సిబ్బంది నియామకం, పరీక్షల నిర్వహణపై స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐదు స్థాయిల్లో పరీక్షలు నిర్వహించే విధానం పై జిల్లాఆ ధికారి డా.అరుంధతి సారథ్యంలోమ్యాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి యం. వెంకయ్య, తహసీల్దార్ మురళీమోహన్, ఎంపీడీఓ యాదగిరి గౌడ్, మండల వైద్యులు డా. సారా సుల్తానా, డా. శ్రీనివాసు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బడుగు శ్రీరాములు,ఏ పి ఎం. డా. శ్రీనివాస్, కంటి వెలుగు డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ముషంపల్లి నుండి నల్లగొండ వరకు జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నల్లగొండ

ముసంపల్లి నుండి నల్లగొండ వరకు డబల్ రోడ్డు నిర్మాణం , రసూల్ పురం నుండి కోటప్ప మొత్తం మీదుగా దుప్పలపల్లి రైల్వే బ్రిడ్జి వరకు డాంబర్ రోడ్డు వేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ముషంపల్లి నుండి నల్లగొండ కలెక్టరేట్ వరకు 23 న జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు విండో డైరెక్టర్ సయ్యద్ హాశీం పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో పాదయాత్ర కరపత్రం విడుదల చేసి మాట్లాడారు .నల్లగొండ మండల పరిధిలో గల ముశంపల్లి నుండి నల్గొండ వరకు రోడ్డు గుంతల మయంగా మారందని పాలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితంలేదన్నారు. ముషంపల్లి రోడ్డు నిత్యం ప్రయాణికులతో చాలా రద్దీగా మారి సుమారు 30 గ్రామాల ప్రజలు ప్రతిరోజు నల్లగొండకు వచ్చి పోవడం జరుగుతుందని పేర్కొన్నారు. దీనికి తోడు చిన్న రోడ్డు కావడంతో అనేకసార్లు ప్రమాదాలు జరిగి ఇప్పటికే ఎంతోమంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పార్టీ మండల కార్యదర్శి నడపరాజు సైదులు మాట్లాడుతూ ముషంపల్లి రోడ్డు డాంబర్ మొత్తం పోయి గుంతలు పడి కంకర తేలడంతో నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. నల్లగొండ నుండి కనేకల్ వరకు రోడ్డు బాగాలేదని ఆర్టీసీ బస్సులు సైతం రావడం లేదన్నారు. ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో పేద విద్యార్థులు స్కూలుకు కళాశాలలకు వెళ్లలేకపోతున్నారన్నారు. తక్షణమే రోడ్డు మరమ్మతులకు అవసరమైన నిధులు కేటాయించి డబల్ రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. ఈ నెల 23న జరిగే ఈ పాదయాత్రలో ఈ ప్రాంత ప్రజలు విద్యార్థులు యువకులు మేధావులు ఇంటికొకరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జిల్లా అంజయ్య మండల నాయకులు కొండా వెంకన్న, బొల్లు రవీందర్, కుడుతాల భూపాల్, ఖండే యాదగిరి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వాస్పత్రుల్లో అన్ని రకాల సౌకర్యాలు

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ

ప్రభుత్వాస్పత్రుల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలోనల్గొండ నియోజకవర్గానికి చెందిన 303 మంది బాధిత లబ్దిదారులకు రూ.1,35,65,700 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు బాధితులకు అందజేసి మాట్లాడారు. మాడుగులపల్లి మండలానికి చెందిన 15 మంది కి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలోనే..ఇప్పటివరకు 5000 మంది లబ్దిదారులులకు అత్యధికంగా 28 కోట్ల సీఎంఆర్ నిధులు అందుకున్న నియోజకవర్గం నల్లగొండ అన్నారు.ప్రయివేటు వెళ్లకుండా కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయిలో ఉన్న.. తక్కువ ఖర్చుతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ ను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, కల్లుగీత కార్మిక,అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్, కనగల్ తిప్పర్తి ఎంపీపీలు, కరీం పాషా, నాగులవంచ విజయలక్ష్మి, సింగిల్ విండో చైర్ మన్లు పాశం సంపత్ రెడ్డి,వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, లు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, తిప్పర్తి నల్గొండ మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, దేప వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు బకరం వెంకన్న, గాదె రాంరెడ్డి,పట్టణ పార్టీ కార్యదర్శి బోనగిరి దేవేందర్, సంధినేని జనార్దన్ రావు,తిప్పర్తి అధ్యక్షులు రొట్టెల రమేష్, సింగిల్ విండో వైస్ చైర్మన్లు, కందుల లక్ష్మయ్య, తవిటి కృష్ణ,కడారి కృష్ణయ్య...మండల పార్టీ కార్యదర్శులు, కే నరేందర్ రెడ్డి,బడుపుల శంకర్ వనపర్తి నాగేశ్వరరావు, పలువురు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు సర్పంచులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



'కంటివెలుగు'పై సిబ్బందికి మాక్‌డ్రిల్

నవతెలంగాణ-పెద్దవూర

మండలకేంద్రంలోని ప్రాథమికఆరోగ్య కేంద్రంలో మంగళవారం కంటివెలుగు కార్యాక్రమంలో భాగంగా మండల వైద్యాధికార్ నగేష్ సిబ్బందికి డెమో కార్యక్రమం నిర్వహించారు.నేటి నుంచి రెండవ విడత కంటి వెలుగు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు,ఆశావర్కర్స్‌కు కంటివెలుగుపై అవగాహన కల్పిస్తూ మాక్ డ్రిల్ చేయించారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లుస్టెల్లా,స్లీవమ్మఏఎన్ఎంలు వెంకట రమణ, శ్రీను, గంగాబాయి, లక్ష్మీ, ధనమ్మ, విజయలక్ష్మీ, అంజలి, రెహానా, ఆశా, జయమ్మ, కృష్ణవేణి, సరిత, జ్యోతి పాల్గొన్నారు



బీఆర్ఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ అధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం సూర్యాపేటలోని తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జోగు అశోక్, తాడూరి చంద్రం,రాచకొండ గోపి,చికిలంమెట్ల మెహర్ బాబు,సొప్పోజు రామచారి,బింగి లింగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
బుధవారం 18 జనవరి 2023



కుర్చీలు, బల్ల బహూకరణ

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలపరిధిలోని కల్మల్‌చెర్వు గ్రామ పంచాయతీ పరిధిలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ అభివృద్ధి కమిటీ కార్యాలయానికి అదే గ్రామానికి చెందిన దొంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి నాలుగు కుర్చీలను, బల్లాను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం , సంక్రాంతి పండుగ కానుకగా గ్రామంలో నూతన గ్రామాభివృద్ధి కమిటీ కార్యాలయం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, వైస్‌ప్రెసిడెంట్లకు అందజేశామని తెలిపారు.ఈ సందర్భంగా దొంతిరెడ్డి సత్యనారాయణరెడ్డికి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



భక్తాలపురంలో పశువైద్య శిబిరం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని భక్తాలపురం గ్రామంలో పశు వైద్యాధికారి డాక్టర్ బాల్లు శ్రీజ ఆధ్వర్యంలో మంగళవారం పశువైద్యశిబిరం నిర్వహించారు.శిబిరాన్ని ఎంపీపీ నెమ్మాది భిక్షం ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీజ మాట్లాడుతూ పశువులు ఈనిన వెంటనే బలమైన ఆహారం పెట్టాకుండా మూఢ నమ్మకాలతో ఎండుగడ్డి, పచ్చిగడ్డి పెడితే పశువులు బలహీన పడతాయన్నారు.సమీకృత దాణా, ఖనిజ లవణ మిశ్రమాన్ని పెట్టాల న్నారు.పాడి కాల సమయంలో పశువులకు మేత, నీరు పుష్కలంగా అందించాలన్నారు.ఈ సందర్భంగా 130 పశువులకు వైద్యం అందించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు యర్రంశెట్టి కిరణ్, శ్రీకాంత్, గోపాలమిత్రలు, స్వరూప్ సంతోష్ పాల్గొన్నారు.



రెడ్‌బకెట్ బిర్యానీ యజమానికి రూ.10 వేల జరిమానా

• మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని రామలింగేశ్వర థియేటర్ సమీపంలో ఉన్న రెడ్‌బకెట్ యజమాని నిల్వ ఉన్న ఆహారాన్ని అమ్ముతున్నాడన్న ఫిర్యాదుపై హోటల్‌ను మున్సిపల్ అధికారులు సీజ్ చేసిన విషయం అందరికీ తెలిసినదే.మంగళవారం మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి,శానిటరి ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ హోటల్ యజమానికి ఎండి.బారీకి రూ.10 వేల జరిమానా విధించారు.ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా ఉండాలని హెచ్చరిస్తూ హామీ పత్రం తీసుకున్నారు.



ప్రజాసమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లులక్ష్మీ, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి మాట్లాడారు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు లింకు రోడ్డులు పట్టణంలోని అంతర్గత రోడ్లను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలకు లింకురోడ్లు ఏర్పాటు చేసి పూర్తి చేయాలన్నారు.జాతీయ రహదారి వెంట సర్వీస్ రోడ్డును ఎటూ10 కిలోమీటర్ల వరకు పొడిగించి పూర్తి చేయాలని కోరారు.జిల్లాలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను వెలికి తీసి ఇండ్లులేని పేదలకు పంచాలని కోరారు.శివారు ప్రాంతాల అభివృద్ధికి అధికనిధులు కేటాయించాలని స్పష్టం చేశారు.హుజూర్‌నగర్, తుంగతుర్తి,సూర్యాపేట,కోదాడ నియోజకవర్గాలలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు వెంటనే పంచాలని డిమాండ్ చేశారు.ఇంటి స్థలం ఉన్న పేదలకు ఇండ్లనిర్మాణం కోసం రూ.5 లక్షల నగదు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ భవనాలకు స్థలాలు కేటాయించిన వాటికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని పేర్కొన్నారు. మిషన్ భగీరథ నీరు రాని గ్రామాలు, వార్డులకు తాగునీరు అందించాలని తెలిపారు.జిల్లావ్యాప్తంగా 1996 నుండి గత ప్రభుత్వాలు బలహీన వర్గాల కాలనీల నిర్మాణం కోసం ప్రభుత్వ భూమి కొనుగోలు చేసి పట్టాలు ఇచ్చిన భూములను పల్లె ప్రకృతివనాలు, క్రీడా మైదానాలు, రైతు వేదికలు,వైకుంఠదామాలు,తదితర ప్రభుత్వ అవసరాల కోసం తీసుకోకుండా ఇట్టి భూములను లబ్దిదారులకు తిరిగి అప్పగించాలని కోరారు.సూర్యాపేట మార్కెట్‌లో మిర్చి కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించాలన్నారు.సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నిర్మాణం పనులు పూర్తిచేసి వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.సూర్యాపేట పట్టణంలోని సుందరయ్యనగర్, కోదాడ మండలం కాపుగల్లు, తుంగతుర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో 15 ఏండ్లుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న నిరుపేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎస్సారెస్పీ కాలువలో పెరిగిన కంపచెట్లను తొలగించాలని, డిస్ట్రిబ్యూటరీ కాలువలు, తూముల వద్ద షెటర్స్ ఏర్పాటు చేయాలన్నారు.ఛానల్, కెనాల్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ఏపూరి వాగుపై నిర్మించిన మిగిలిన చెక్ డ్యామ్ పూర్తి చేయాలని తెలిపారు.మూసీ ప్రాజెక్టును అన్ని విధాలుగా ఆధునీకరించాలని డిమాండ్ చేశారు.అర్హులైన వారికి వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, గీత,నేత కార్మికులకు పింఛన్ వెంటనే మంజూరు చేయాలని కోరారు.అర్హులైన పేదలందరికీ ఆహార భద్రతాకార్డులు ఇవ్వాలన్నారు.రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలన్నారు. మునగాల మండలం మాధారం నుండి చీదెళ్లకు వెళ్లే మార్గంలో పెద్ద చెరువు అలుగునీళ్లు రోడ్డుపైకి వస్తున్నందున వెంటనే డ్యామ్ నిర్మించాలని కోరారు..పోడు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరారు.అనంతరం మంత్రి స్పందిస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మంత్రికి వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు,బుర్రి శ్రీరాములు, ధీరావత్ రవినాయక్,మట్టిపల్లి సైదులు, నగరపు పాండు,మేదరమెట్ల వెంకటేశ్వరరావు, చెరుకు ఏకలక్ష్మి కోటగోపి, జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి, ఎలుగూరి గోవింద్, చిన్నపంగ నర్సయ్య ఉన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-చివ్వెంల

చివ్వెంల మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (2002-03) సంవత్సరంలో పదోతరగతి పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు జీవీవీ ఫంక్షన్‌హాల్‌లో పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు.ఆత్మీయ సమ్మేళనంలో విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.చిన్ననాటి స్మృతులు గుర్తు చేసుకుంటూ ఎంతో ఆప్యాయంగా ఒకరికొకరు పలకరించుకుంటూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కొమరగిరి ఉపేంద్రాచారి, మల్లేష్, గడ్డం సైదులు,విజయ్‌కుమార్, మోర కోటేశ్వరరావు, భూపతి జానయ్య, శిగ నాగరాజు, స్వప్న హసీనా, గడ్డంరాంబాబు, సంధ్య, జయసుధ, పటాన్‌పాషా, చందు తదితరులు పాల్గొన్నారు.



'కంటివెలుగు'ఏర్పాట్లను పరిశీలించిన డీపీఓ

నవతెలంగాణ-నేరేడుచర్ల

కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాట్లను జిల్లా పంచాయతీ అధికారి ఎస్.యాదయ్య పరిశీలించారు. మంగళవారం మండలపరిధిలోని పెంచికల్‌దిన్న గ్రామంలోని బిక్కసాని కృష్ణకుమారి ట్రస్ట్ భవన్‌లో బుధవారం నుండి నిర్వహించబోవు కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుంకరవాణి శ్రీరామ్మూర్తి, ఎంపీటీసీ ఎల్లబోయిన లింగయ్యయాదవ్, ఎంపీడీవో పి.శంకరయ్య, ఎంపీఓ విజయకుమారి, పెంచికల్‌దిన్న ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వై.సీతామహాలక్ష్మి ఆస్పత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ అధికారి పొలిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కోదాడలో...

కోదాడరూరల్ : కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాపుగల్లులో ఆరోగ్య కార్యకర్తలకు కంటి వెలుగుపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజల్లోకి మరింత తీసుకువెళ్లాలని కోరారు.అనంతరం మాక్‌డ్రిల్ నిర్వహించారు.అనంతరం అడ్లూరు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించే ప్రాంతాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంపు నిర్వహించే ప్రాంతంలో ఉన్న గదులను పరిశీలించారు. పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాలని, క్యాంపుకు వచ్చేవారు అసౌకర్యానికి గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిత వ్యాధుల అధికారి కళ్యాణ్‌చక్రవర్తి, ప్రాథమికఆరోగ్య కేంద్రం కాపుగల్లు వైద్యాధికారి ధర్మతేజ, యాతాకుల మధుబాబు, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ దివ్య, హేమంత్, సుజాత, గ్రామ పెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ప్రణాళికాబద్ధంగా రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించాలని ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ అన్నారు.మండలపరిధిలోని జల్మాల్‌కుంట గ్రామంలో కంటి వెలుగు శిబిరం ఏర్పాట్లను ఎంపీఓ నరేష్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కంటి వెలుగు కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధరావత్ రెచల్ నాగేందర్, ఉపసర్పంచ్ నేనావత్ రవీందర్, పంచాయతీ కార్యదర్శి రమేష్, సిబ్బంది ధరావత్ దేవ్లా, లావురి దుద్య, ఆశావర్కర్ ఇందిర, అంగన్వాడీ టీచర్ బుజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్‌రూరల్ : ఈనెల 18 నుండి నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమంలో అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని ఆర్‌డీఓ వెంకారెడ్డి,డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్ ఆదేశించారు.అమరవరంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరం ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు.18 సంవత్సరాల పైబడిన వయసు వారందరూ కంటి వెలుగు కేంద్రానికి వచ్చే విధంగా అవగాహన కల్పించాలని కోరారు.కంటి వెలుగు కేంద్రాలకు వచ్చే వారికి తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం వంటి మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, గ్రామసర్పంచ్ సుజాత అంజిరెడ్డి, గజగంటి ప్రభాకర్, ఎంపీఓ మౌలానా, ఎస్‌యూఓ అంజయ్యగౌడ్, ఉదయగిరి, శ్రీనివాస్, జి. విజయ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికులకు పీఆర్సీ ప్రకారం వేతనఒప్పందాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యుత్ సంస్థలో పనిచేసే కార్మికులందర్నీ పర్మినెంట్ చేస్తానని వాగ్దానం చేసి నేటికీ ఎనిమిదేండ్లు కావొస్తున్నా అమలు చేయకపోగా పీఆర్సీ ప్రకారం వేతనాలు పెంచకపోవడం అన్యాయమని తెలంగాణస్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రీజినల్ కార్యదర్శి కె.వెంకటనారాయణ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్,సీఐటీయూ ఆధ్వర్యంలో లంచ్ బ్రేక్‌లో మంగళవారం స్థానిక విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు.పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోవడం ఏమిటని ప్రశ్నించారు.ఉచిత విద్యుత్ పేరుతో అధికారంలోకి వచ్చిన పాలకులు కార్మికుల పట్ల ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల కార్మికులకు పూట గడవని పరిస్థితి ఉందన్నారు.ఎమర్జెన్సీ సర్వీస్ పేరుతో ఎనిమిది గంటల కంటే ఎక్కువగా పనిచేస్తున్నారన్నారు.ఎండనక వాననక ప్రమాదాలు లెక్కచేయకుండా ప్రాణాలు అరిచేతుల పెట్టుకొని పనిచేస్తున్న కార్మికుల పట్ల తెలంగాణ ప్రభుత్వం కనికరం చూపకపోవడం అన్యాయమన్నారు.అనంతరం సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రీజినల్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, రాంబాబు, గోపయ్య, సైదిరెడ్డి, భాస్కర్, మీరా, యూసుఫ్, పాల్, తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నేరేడుచర్ల : మున్సిపాలిటీకి చెందిన లక్ష్మమ్మకు రూ.16 వేలు, అబ్బాస్‌అలీకి రూ.30 వేలు, కాటయ్యకు రూ.40వేలు సీఎంఆర్ఎఫ్ నుండి చెక్కులు మంజూరుకాగా బీఆర్ఎస్ మండల అధ్యక్షురాలు,వైస్‌చైర్మెన్ చల్లా శ్రీలతరెడ్డి చేతుల మీదుగా మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు సైదులు, గ్రంథాలయ చైర్మెన్ గుర్రం మార్కండేయ, మత్స్యశాఖ చైర్మెన్ వీరయ్య, కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వానపత్రికను ఆయనకు అందజేసి మాట్లాడారు.జనవరి 19 నుండి జూన్ 19 వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు మున్సిపల్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.మండలపరిధిలో మొత్తం మూడు క్యాంపులను ఏర్పాటు చేశామన్నారు. మండలపరిధిలోని అమరవరం గ్రామం ,పట్టణంలోని నాల్గో వార్డులో పద్మశాలి ఫంక్షన్‌హాల్, 14వ వార్డులో ఈ క్యాంపు నుండి ఏర్పాటు చేశామన్నారు.కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించేలాగా అధికారులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాల్గో వార్డు కౌన్సిలర్ ఓరుగంట నాగేశ్వర్‌రావు, సిస్టర్ హైమావతి, వినోద, సీత, ఆశావర్కర్స్ పాల్గొన్నారు.





బీజేపీ మతోన్మాద కుట్రలను ప్రజలంతా తిప్పి కొట్టాలి

• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లులక్ష్మీ

నవతెలంగాణ-సూర్యాపేట

మతం పేరుతో మనుషుల్లో విషబీజాలు నాటుతున్న బీజేపీ విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లులక్ష్మీ పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో జరిగిన ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు.ఆధునిక యుగాన్ని ఆదిమయుగానికి తీసుకెళ్లే సంఘ్ పరివార్ కుట్రను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ యంత్రాంగాలను ఉపయోగించుకుని విద్యారంగంతో సహా అన్ని రంగాల్లోకి చొరబడి మతోన్మాద ఎత్తుగడను అవలంబిస్తుందన్నారు.మతం అనేది పౌరుల వ్యక్తిగతం కాని మతాలను రాజకీయాలకు వాడుకొని హింసను ప్రేరేపించి లౌకిక,ప్రజాస్వామిక విలువల్ని ధ్వంసం చేయడం మతోన్మాదానికి నిదర్శనమన్నారు.బీజేపీ ప్రస్తుతం ఇదే ఏజెండాను అమలు చేస్తుందన్నారు.విద్వేషాలు రెచ్చగొట్టే వారికి రక్షణ కల్పిస్తూ ప్రజలు,పేదలు,ఆదివాసీల కోసం పోరాడే వారిని చనిపోయే దాకా జైళ్లలో పెడుతున్నారన్నారు. భారత దేశం అంటే సర్వమతాల సామరస్యాలకు ప్రతీక అన్నారు.అలాంటి మహోన్నత సంస్కృతిని ధ్వంసం చేస్తే దేశ సార్వభౌమత్వానికి పెను ప్రమాదం అన్నారు.చరిత్రను వక్రీకరిస్తూ ఆర్ఎస్ఎస్ వ్యక్తిగత ఏజెండాను అన్ని రంగాలకు వర్తింపజేయాలనే వ్యూహాన్ని ప్రజలు గమనించాలన్నారు.యూనివర్సిటీల్లో ప్రశ్నించే విద్యార్థులపై దాడులు చేయడం జరుగుతున్నా ప్రపంచ స్థితిగతులను అధ్యయనం చేసిన విద్యార్థులు గనుక మతోన్మాద భావజాలాన్ని తిప్పికొడుతున్నారన్నారు.మతోన్మాద విధానాలపై సీపీఐ(ఎం) కార్యకర్తలు ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలన్నారు. రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జనవరి 26న దేశవ్యాప్తంగా జరిగే ట్రాక్టర్‌ర్యాలీలలో రైతులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు,బుర్రి శ్రీరాములు,ధీరావత్ రవినాయక్, మట్టిపెల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నగరపు పాండు, చెరుకు ఏకలక్ష్మి, కోటగోపి పాల్గొన్నారు.



వేముల స్ఫూర్తితో మనువాదంపై విశాలఐక్య పోరాటం చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

మనువాదుల మతోన్మాదుల కుట్రలకు హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీలో దళిత రీసెర్చ్ స్కాలర్ రోహిత్ వేముల హత్య కు గురయ్యాడని ఆయన స్ఫూర్తితో మనువాదంపై విశాలఐక్య పోరాటం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి పిలుపునిచ్చారు.కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘంఆధ్వర్యంలో రోహిత్ వేముల ఏడవ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక ఎంవీఎన్ భవన్ వద్ద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో దళిత విద్యార్థులను ఉన్నత చదువుల నుండి దూరం చేయడానికి ఆర్ఎస్ఎస్,బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా రోహిత్ వేముల పోరాడారన్నారు.యూనివర్సిటీలోని దళిత విద్యార్థులకు రావాల్సిన ఫెలోషిపులను వైస్‌ఛాన్సలర్ నిలిపివేశారని, దానిని నిరసిస్తూ వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టారని చెప్పారు. యూనివర్సిటీలలో భావప్రకటన స్వేచ్ఛకు కూడా భంగం కలిగిస్తున్నారని, నాడు విద్యార్థులను నేడు ఉపాధ్యాయులపై కూడా హింసకు పాల్పడుతున్నారని తెలిపారు.నాటి యూనివర్సిటీ వీసీ అప్పారావు యూనివర్సిటీ నుంచి నలుగురు దళిత విద్యార్థులను వెలివేయడంతో క్యాంపస్‌లో వెలివాడను ఏర్పాటు చేసుకొని రోహిత్ వేముల న్యాయం కోసం పోరాడారని తెలిపారు.కేంద్రంలోని బీజేపీ విశ్వవిద్యాలయంలో దళిత విద్యార్థులను చదువులకు దూరంచేయాలని చూస్తుందన్నారు.రోహిత్ వేముల పోరాట స్ఫూర్తితో మనువాదం మతోన్మాదంపై బీజేపీ ప్రభుత్వం కాషాయపు విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ కన్వీనర్ మామిడి సుందరయ్య, కెవిపిఎస్ నాయకులు మురళి, వెంకటేశ్వర్లు, శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

• కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఈ నెల 26 న భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై ఎస్పీ రాజేంద్రప్రసాద్‌తో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకేంద్రంలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పరేడ్ గ్రౌండ్ ఘనంగా నిర్వహించుటకు, గ్రౌండ్‌ను, డయాస్‌ను పోలీస్, రెవెన్యూ, అధికారులు చక్కని అలంకరణతో సిద్ధం చేయాలన్నారు.వేడుకల సందర్భంగా ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికారులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజలకు సీటింగ్ అరెంజ్‌మెంట్లు ప్రోటోకాల్ ప్రకారం చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని, అర్బన్ తహసీల్దార్‌ను ఆదేశించారు.వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమపథకాలతో కూడిన శకటాలు, స్టాళ్లను, ఫొటో ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించుటకు వీలుగా, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని సిపిఓకు ఆదేశించారు.వేడుకల సందర్భంగా గ్రౌండ్ కు వచ్చు ప్రజలకు, విద్యార్థిణి,విద్యార్థులకు తాగు నీటిని సమకూర్చాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గ్రౌండ్‌లో శానిటైజర్లను ఏర్పాటు చేయాలని, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆయన ఆదేశించారు.గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయభావం పెంపొందేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రసంశ పత్రాలను ప్రదానం చేయుటకు ఉత్తమ సేవలందించిన అర్హులైన ఉద్యోగులను ఎంపిక చేసి జనవరి 20 లోగా ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు.ఉద్యోగులకు స్నేహపూర్వక క్రికెట్ పోటీ కలెక్టర్ లెవెన్స్ వర్సెస్ ఎస్పీ 11లేవెన్స్ జనవరి 25వ తారీఖున జరిపె విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటరెడ్డికి కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు , ఆర్డీవోలు రాజేంద్ర కుమార్, కిషోర్‌కుమార్,ఏఓ శ్రీదేవి,అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



రెండో విడత 'కంటి వెలుగు'కు సర్వం సిద్ధం

• రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఒండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి ఏర్పాట్లు సిద్ధమయ్యాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్లజగదీశ్‌రెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక ప్రభుత్వ మెడికల్ కాలేజ్ అవరణలో మున్సిపాలిటీ, వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన కంటి వెలుగు అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కంటి చూపు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ శాశ్వతంగా చూపుకోల్పోతున్న లక్షలాది మందిని చైతన్య పరిచే,అదుకోవాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనల నుండి పుట్టినదే కంటి వెలుగు కార్యక్రమం అన్నారు.రెండవ విడత కంటి వెలుగు కోసం జిల్లా వ్యాప్తంగా 600 క్యాంపులు ఏర్పాటు చేశామన్నారు.బాధితులకు అక్కడికక్కడే కళ్ళ జోడును అందిచడమే కాకుండా అవసరమయ్యే వారికి అపరేషన్లకు కూడా రికమండ్ చేసి వాటిని కూడా సంబంధిత ఆస్పత్రుల్లో చేయిస్తానన్నారు.చాలా మంది తమకు చూపు తక్కువైందని తెలిసి కూడా ఆస్పత్రికి వెళ్ళడానికి నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.వారి కోసమే కేసీఆర్ నేరుగా గ్రామాల్లోకి వెళ్లి శిబిరాలు ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకున్నారన్నారు.నేడు సీఎంతో పాటు ఢిల్లీ, పంజాబ్, కేరళ ముఖ్యమంత్రులు ఖమ్మంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.19నుండి సూర్యాపేటతో పాటు జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమవుంతుందన్నారు.ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ అన్నపూర్ణ,డీఎంహెచ్ఓ కోటాచలం, ఆర్డీవో రాజేంద్రకుమార్,మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, జెడ్పీటీసీ జీడిభిక్షం పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని వెంకేపెల్లి గ్రామానికి చెందిన కూడలి మరియమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.మంగళవారం సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి బత్తుల జనార్ధన్‌గౌడ్, నాయకులు మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు.ఆమె చిత్రపటానికి పూలమాలలేసి ఘన నివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ్యులకు 50 కిలోల బియ్యాన్ని ఆర్థికసాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాత్క లింగయ్య,ఎనగందుల నర్సయ్య, మల్లయ్య, దూదిగాం ఉప్పలయ్య,వెంకన్న, మేకల కాశయ్య, మేకల శ్రీను, మేకలరాములమ్మ, మర్రి బాలయ్య,దూదిగాం చంద్రయ్య పాల్గొన్నారు.



దేశ చరిత్రలో నిలిచిపోయేలా ఖమ్మం బహిరంగసభ

నవతెలంగాణ-కోదాడరూరల్

దేశ చరిత్రలో నిలిచిపోయేలా ఖమ్మం బహిరంగ సభ ఉంటుందని ఎంపీపీ చింతా కవితరాధారెడ్డి అన్నారు.మంగళవారం మండలపరిధిలోని గణపవరం గ్రామంలో ఈ నెల 18 న ఖమ్మంలో జరిగే భారత రాష్ట్ర సమితి బహిరంగ సభను విజయవంతం చేయడానికి ఎమ్మెల్యే ఆదేశానుసారం గ్రామశాఖ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ఆమె మాట్లాడారు.దేశంలోనే ఎక్కడా అమలు చేయని సంక్షేమపథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. బహిరంగసభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొట్లా విజయ కిరణ్,గ్రామశాఖ అధ్యక్షులు ముడియాలవెంకటరెడ్డి, దేవాలయ కమిటీ చైర్మెన్ కామిశెట్టి నర్సింహారావు,పొట్లా కిరణ్,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల హామీలను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం

నవతెలంగాణ-చిట్యాల

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేసే ప్రజా సంఘాల లో అధిక సంఖ్యలో చేరాలని చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. ఆయన చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో మంగళవారం నాడు నిర్వహించిన ప్రజా సంఘాల సభ్యత్వ క్యాంపెయిన్ ను ప్రారంభించారు. కార్మిక ,కర్షక ,ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలక పక్షాల చర్యలను తిప్పి కొట్టడానికి వివిధ సంఘాలు ఐక్యంగా ఆందోళనలు చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు పర్చటంలో ,నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించటంలో ప్రభుత్వాలు పూర్తి గా విఫలం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంఘాలు బలహీన పడటం వల్లనే పాలక పక్షాలు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ, జిల్లా నాయకులు అరూరి శీను, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, వివిధ ప్రజా



సంఘాల నాయకులు లడే రాములు,మాజీ యం పి టీ సీ మెంబరు నెలికంటి నర్సింహ, అరూరి శంభయ్య అవిశెట్టి నర్సింహ, సుర్కంటి రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల9న జరిగిన రోడ్డుప్రమాదంలో గాయపడిన వ్యక్తి హైదరాబాదులోని సనత్ నగర్‌లోని ఈఎస్ఐ గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్సపొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. మల్లేష్ (33) హైదరాబాదులోని రామోజీ ఫిలిం సిటీలో సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు ఈనెల 9న రాత్రి 9 గంటలకు అక్కడ డ్యూటీ ముగించుకుని తిరిగి ఇంటికి బైక్‌పై వెళ్తున్న క్రమంలో మండలంలోని జలాల్పురం గ్రామ శివారులోని బైకు అదుపుతప్పి చెట్టుకు ఢీ కొట్టింది. గాయాలైన మల్లేష్‌ను అటుగా వెళుతున్న కొంతమంది వాహనదారులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే హైదరాబాదు మెరుగైనచికిత్స నిమిత్తం హైదరాబాదుకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. ముగ్గురు కొడుకులు భార్య ఉన్నారు ప్రస్తుత గ్రామపంచాయతీ వార్డు మెంబర్‌గా, ఉద్యమ కళాకారుడుగా గుర్తింపు పొందాడు.మృతుడి కుటుంబ సభ్యులను సర్పంచ్ ఫకీరు లావణ్య దేవేందర్ రెడ్డి పరామర్శించి పైళ్ల ఫౌండేషన్ ద్వారా రూ.5వేలు, తన సొంతగా రూ.5వేల ఆర్థిక సాయం అందించాడు

ఓంకార్ ఆశయసాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

మద్దికాయల ఓంకార్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంసీపీఐయూ కేంద్ర కమిటీ సభ్యుడు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి వస్కుల మట్టయ్య అన్నారు.మంగళవారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో ధీరావత్ మోహన్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.మద్దికాయల ఓంకార్ నాయకత్వంలో ఒక నికరమైన సైద్ధాంతిక రాజకీయ పునాది ఏర్పడిందన్నారు.వెనకబడిన బడుగుల సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ రాష్ట్ర కమిటీ సభ్యులు సైదమ్మ, గోపి, చంద్రకళ, కాశీ, మోహన్, వీరన్న, శేఖర్ పాల్గొన్నారు.



మనువాదంపై ఐక్య పోరాటమే వేములకు నిజమైన నివాళి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మనువాదం పై ఐక్య పోరాటమే రోహిత్ వేములకు నిజమైన నివాళి అని కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు దండు రవి పేర్కొన్నారు మంగళవారం మండల కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో రోహిత్ వేముల ఏడవ వర్ధంతి నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనువాదుల మతోన్మాదుల కుట్రలకు హైదరాబాదులో సెంట్రల్ యూనివర్సిటీలో రీసెర్చ్ స్కాలర్ రోహిత్ వేముల వ్యవస్థీకృత హత్యకు గురయ్యాడన్నారు. మనువాదులపై ఐక్య పోరాటమే మార్గమని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం విశ్వవిద్యాలయాల్లో దళిత విద్యార్థులను చదువులకు దూరం చేయాలని చూస్తుందన్నారు. దళితులపై దాడులు ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు పెద్దులు, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి ,మచ్చ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి నరసింహ, సిఐటియు నాయకులు చింతపల్లి బయన్న, సైదులు ఆమనగంటి ఐలయ్య ,శంకర్ రెడ్డి ,నన్నేసాబ్ , భగవంత రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండలంలోని సపావత్‌తండాలో సంక్రాంతి పండగ సందర్భంగా గణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించగా విజేత పొందిన క్రికెట్ జట్లకు ప్రథమ బహుమతి రంగుల రంగుండ్ల25,116,ద్వితీయ బహుమతి సపావత్ తండా 15,116, తృతీయ బహుమతి నాయకుని తండా10,116 నగదు బహుమతులతో పాటు షీల్డ్ లను వైయస్సార్‌టీపీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రమావత్ స్వామినాయక్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో పాటు విద్యలో కూడా రాణించాలని యువతకు సూచించారు. యువత ఇవాళ దేశానికి ఆదర్శమని కొనియాడారు.రాబోయే రోజుల్లో యువతకు చాలా భవిష్యత్ ఉందన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, తిరుమలగిరిసాగర్ మండల అధ్యక్షులు బాణావత్ రంగానాయక్, మండల యూత్ అధ్యక్షులు రమావత్ హనుమానాయక్, సీడ్ దాత సపావత్ రంగాచౌహాన్,ఉప సర్పంచ్ ముని, సైదాచారి స్థానిక సర్పంచ్ మునినాయక్, జామ్లానాయక్, నవీన్‌నాయక్, రవినాయక్‌హనుము, పూలనాయక్, చందు, స్వామి, గణేష్ యువజన సంఘం సభ్యులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలో ఈనెల 19 నుండి ప్రారంభం కానున్న కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను మంగళవాకం మున్సిపల్ కమిషనర్ కెవి రమణ చారి పరిశీలించారు. పలు వార్డులలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ కార్యక్రమానికి సంబంధించినటువంటి పూర్తి ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. తొలి రోజు నల్లగొండ పట్టణంలోని 10, 25, 32, 35, 42, 44 వార్డులలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 44వ వార్డులో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ కమ్యూనిటీ హాలులో మరుగుదొడ్ల సౌకర్యం లేనందున వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మిగిలిన వార్డులలో కూడా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ వెంట డిఇలు అశోక్, నరసింహారెడ్డి, ఏ ఈ రవీందర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు శంకర్, మూర్తుజ, మెప్మా, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మండలంలో ఈనెల 18న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్టు ఒగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డి యోగ స్వీ తెలిపారు. మంగళవారం మండలంలోని ఒగోడు పిహెచ్సి ఆవరణలో వైద్య సిబ్బంది సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 19న మండలంలోని ఒగోడు, చందంపల్లి గ్రామాలలో కంటి వెలుగు కింద పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని అంధత్వ రహిత తెలంగాణ సాధనకు చేయూతనందించాలన్నారు. ఈ సమావేశంలో పి హెచ్ ఎన్ సుకన్య, హెచ్ఈఓ రాపోలు రవి, నరసింహ చారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నాంపల్లి : ఈనెల 19 నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమ కరపత్రిక, ఆహ్వాన పత్రికలను నాంపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో బుధవారం మండల ప్రత్యేక అధికారి జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 19వ తేదీన మండలంలోని నాంపల్లి, ముష్టిపల్లి గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం అవుతుందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని శాఖల ఉద్యోగులు కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చిలుకూరి లాల్ బహదూర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషకుమార్, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ సయ్యద్ ఇక్బాల్, కంటి వెలుగు డాక్టర్లు ఉదయ్ కిరణ్, కోటేశ్వరరావు, ఏపిఎం యాదయ్య ఆదిత్య, మహేష్, ఏఎన్ఎం లు పుష్ప, లక్ష్మీ, ఆశా కార్యకర్తలు, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : ప్రతి ఒక్కరూ కంటిపాపను పరీక్షించుకోవాలని దానితోనే జీవితంలో వెలుగు రేఖలు నిండుతాయని స్థానిక సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ అన్నారు. మంగళవారం స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో కంటి వెలుగు మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శరీరంలోని అన్ని అవయవాల కంటే కన్ను అత్యంత



సున్నితమైనదని దాని చూపును కాపాడుకోవాలని ఇందుకోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కంటికి అత్యంత ప్రాముఖ్యత ఉన్నందునే సీఎం కేసీఆర్ ఇలాంటి బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆమె తెలిపారు. కంటి సమస్యలు ఉన్నవారు కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఉచితంగానే కండ అద్దాలు, అవసరమైన మందులు అందిస్తారన్నారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారికి ఆపరేషన్లు ఉచితంగానే చేయిస్తారని ఆమె వివరించారు. రెండో విడుతలో భాగంగా రామన్నపేట పట్టణ ప్రజలు గ్రామపంచాయతీ ఆవరణలో ఈ నెల 19నుంచి జూన్ 20 వరకు వంద రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవచ్చునని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గాదె జలంధర్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎంపిటిసి ఎండి రెహన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశ్విన్ కుమార్, పరేష్ పంచాయతీ కార్యదర్శి ఖదీర్, సూపర్వైజర్ వాణిశ్రీ, వార్డు సభ్యులు లెంకల జ్యోతి ప్రవీణ్, గోలుసుల ప్రసాద్, జహిరాబేగం, నాయకులు మీర్జా బషీర్ బేగ్, అక్రమ్, కొమ్ము శేఖర్ మిర్యాల మల్లేష్, రాములు, గోపాల్, ఆశావర్కర్లు, అంగన్వాడి టీచర్లు, వి బి కే లు పాల్గొన్నారు.

మర్రిగూడ : రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి ప్రారంభిస్తున్న" కంటి వెలుగు"కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సంబంధించిన" ఆహ్వాన పత్రికను" మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు.ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైద్యులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, ఏపీఎం సంకు హరి, ఎంపీఓ ఝాన్సీ, అంగన్వాడీసూపర్వైజర్ యశోద, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : ఈనెల 19 నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమానికి మండలంలోని కేతపల్లి, కొర్లపాడు గ్రామంలో, వివిధ ఆరోగ్య ఉప కేంద్రాలలో ఏర్పాటులను పూర్తి చేశామని మండల తాసిల్దార్ డి వెంకటేశ్వర్లు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ తెలిపారు. మంగళవారం అధికారులు ఏర్పాట్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు సూపర్వైజర్ జగదీశ్వర్ రెడ్డి అధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పద్మశాలీలు పద్మబ్రాహ్మణ పురోహితులతో పూజ చేయించుకోవాలి

పద్మబ్రాహ్మణ వేద పాఠశాల జాతీయ అధ్యక్షుడు ధనుంజయశాస్త్రి

నవ తెలంగాణ-మోత్కూర్

పద్మశాలీ కులస్తులంతా పద్మబ్రాహ్మణ పురోహితులతో పూజలు చేయించుకోవాలని పద్మబ్రాహ్మణ వేద పాఠశాల విభాగం జాతీయ అధ్యక్షుడు బ్రహ్మశ్రీ డాక్టర్ ధనుంజయశాస్త్రి అన్నారు. మోత్కూరు మండల, పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాస్థాయి పద్మబ్రాహ్మణ పురోహిత సంఘం సర్వసభ్య సమావేశం మంగళవారం మోత్కూర్ లో నిర్వహించారు. తొలుత మార్కండేయ స్వామి శాంతి హోమం నిర్వహించారు. స్థానిక చెరువు కట్ట నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పద్మ బ్రాహ్మణులు, పద్మశాలీలు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పద్మశాలీ విద్యార్థులకు వేద విద్యను నేర్పించడానికి సిద్ధంగా ఉన్నామని, వేద విద్యను అభ్యసించడానికి అన్ని విధాలా అర్హత కలిగి ఉన్నామని తెలిపారు. అందుకు పద్మశాలీలు వారి అభ్యున్నతి కోసం పిల్లలకు వేద విద్యను నేర్పించాలని కోరారు. పద్మబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు అవిరేని కృష్ణశాస్త్రి అధ్యక్షతన జరిగిన సభలో పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రుద్ర పాండురంగ శాస్త్రి, రాష్ట్ర నాయకులు మాచర్ల రామచంద్రం, గంజి ముత్యాలు, బొమ్మ పాండు, ఏలూరి మత్స్యగిరి, పాశికంటి లక్ష్మీనర్సయ్య, పద్మశాలి సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు చిరందాసు ధనుంజయ, మండల, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మహేశ్వరం వెంకటేశ్వర్లు, పోచం బిక్షపతి, మంచె గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

టీచర్ మల్లికార్జున్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని రాస్తారోకో

నవతెలంగాణ-సూర్యాపేట

నిజామాబాద్ జిల్లా కోటగిరి గ్రామంలో టీచర్ మల్లికార్జునను కులంతో దూషించి గుడిలో తీసుకపోయి బొట్టు పెట్టి గ్రామ వీధుల్లో తిప్పుతూ కొట్టి అవమానపరిచిన బీజేపీ రౌడీమూకలను వెంటనే అరెస్ట్ చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పాత వ్యవసాయమార్కెట్ సమీపంలో చేపట్టిన రాస్తారోకోలో ఆయన మాట్లాడారు.దళితుడైన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మల్లికార్జునపై గణేష్ పండుగ సందర్భంగా చందాలు ఇవ్వలేదని కక్షతో పనిగట్టుకొని స్కూలుకు పోయి ఉపాధ్యాయున్ని బయటకు లాటి దెబ్బలు కొట్టిన వారి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.దుర్మార్గపు మనువాదం దేశంలో రాజ్యమేలుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజలని మూఢవిశ్వాసాలతో రెచ్చగొట్టి అధికార దాహంతో ఇలాంటి సంఘటన పాల్పడే వారిపట్ల ప్రజలు చైతన్యంతో ప్రతిఘటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్,సత్యనారాయణ, ఆర్వపల్లి, వెంకన్న, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ రంగంలో డ్రోన్ల ప్రాముఖ్యత అమోఘం

నవతెలంగాణ-పెద్దవూర

వ్యవసాయ రంగంలో డ్రోన్‌ల ప్రాముఖ్యత అమోఘమని మండల వ్యవసాయాధికారి సందీప్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండలం లోని సంగారం గ్రామంలో వళ్లెం శేఖర్‌రెడ్డి వ్యవసాయ పొలంలో డ్రోన్ ద్వారా కలుపు మందును పిచికారీ చేయించారు.ఈసందర్భంగా సందీప్ మాట్లాడుతూ వ్యవసాయంలో శాస్త్ర సాంకేతికరంగం దినదినాభివృద్ధి చెందుతుండడంతో నూతన ప్రయోగాలతో పాటు సరికొత్త అభివృద్ధులు యంత్రాలు తయారవుతున్నాయని అన్నారు.వ్యవసాయంలో పనులని సులభంగా చేసే నూతన పరికరమే ఈ డ్రోన్ వీటి ఉపయోగం ఎంతో మేలు చేస్తుందని తెలిపారు.వ్యవసాయ డ్రోన్ అనేది ఒక వైమానిక వాహనం. ఇది పంట ఉత్పత్తిని పెంచడానికి మరియు పర్యపరీక్షించడానికి ఉపయోగపడుతుందన్నారు.దీని డిజిటల్ ఇమేజ్ ద్వారా రైతులు తమ పొలం యొక్క చిత్రాన్ని స్పష్టంగా చూడవచ్చని తెలిపారు.పైలెట్ కంట్రోలర్, రెక్కలు,చార్జర్, బ్యాటరీలు, కెమెరాలు,నాజిల్స్, మెమొరీ కార్డులు, టాబ్లెట్, క్లౌడ్ ప్రాసెసింగ్ సమాచారం పంపే సాఫ్ట్ వేర్ అవి ప్రాథమిక పరికరాలు మైక్రో ఎలక్ట్రో కంప్యూటర్లు, డిజిటల్ రేడియో డ్రోన్ లలో ఇది తయారవుతుందని తెలిపారు.

వారబంధీతో లబోదిబోమంటున్న రైతులు

నవతెలంగాణ-చిలుకూరు

ఎన్నెస్పీ అధికారులు సాగర్ ఎడమ కాలువ ముత్యాల బ్రాంచ్ పరిధిలోని రైతులకు నీటి విషయంలో వారాబంది నిర్వహించడంతో లబోదిబోమని అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మంగళవారం రైతులు తెలిపిన వివరాల ప్రకారం..సాగర్ ఎడమ కాలువ ముక్త్యాల బ్రాంచ్ పరిధిలో ఉన్న రైతుల పొలాలు నాట్లు అయిపోకముందే వారబంధీ నిర్వహించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కొంతమంది రైతులు నేటి వరకు వరి నాట్లు వేయలేదని నిన్న మొన్న వేసిన వరి నాట్లు పులకలు తిరగలేదన్నారు.ఈ సమయంలో వరి నాట్లు ఆగమయ్యే పరిస్థితి ఎక్కువగా ఉంటుందని తెలుపుతున్నారన్నారు. వెంటనే ఎన్నెస్పీ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి జనవరి 31 వరకు నీటిని కొనసాగించి, ఆ తర్వాత వారబంధీ నిర్వహించాలని కోరారు.లేనిపక్షంలో తదుపరి కార్యాచరణను రైతులు తయారు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ కు నీటిని విడుదల చేసి తమ పంట పొలాలను కాపాడాలని కోరుతున్నారు.

కక్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేవాలయఅభివృద్ధికి విరాళం

నవతెలంగాణ-కోదాడరూరల్

అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలోని గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంఠ మహేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధిలో భాగంగా కక్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు లక్ష రూపాయల పైగా విరాళంగా అందించనున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కక్రం శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.గౌడ సంఘం నాయకుల ఆహ్వానం మేరకు మంగళవారం ఆయన గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా గౌడ్ సంఘం నాయకులు కక్రం శ్రీకాంత్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూబకక్రం చారిటబుల్ ట్రస్ట్ సారథ్యంలో భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంత దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న శ్రీకాంత్‌రెడ్డిని గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ ఏలుగూరి సైదమ్మ గౌడసంఘం సర్పంచ్ కాసాని రామయ్య, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



పెద్దగట్టు జాతర ప్రధానమార్గాలను పరిశీలించిన మంత్రి

నవతెలంగాణ-సూర్యాపేట

దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర కు సంబంధించి ప్రధాన రహదారులు వాహనాల మళ్లింపు విషయమై మంగళవారం మంత్రి జగదీష్ రెడ్డి సూర్యాపేట , చివ్వెంల , మోతే మార్గాలను పరిశీలించారు.పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తులకు జాతీయ రహదారిపై వాహనాల వల్ల ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండడం కోసం హైదారాబాద్ నుండి కోదాడ, విజయవాడ వైపు వెళ్లే వాహనాలను తాత్కాలికంగా మళ్లించడానికి మార్గాలను పరిశీలించారు. పెద్దగట్టు జాతర పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ నియంత్రణ చేయడం కోసం పక్కా ప్రణాళిక సిద్ధం చేయాలని మంత్రి ఆదెశించారు. బక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మళ్లింపు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ మంత్రికి వివరించారు. దీనిలో భాగంగా సూర్యాపేట రూరల్ రాయినిగూడెం వద్ద, ఖమ్మం హైవే, మోతే రాఘవపురం స్టేజి నుండి నావారం మీదుగా చివ్వెంల జాతీయ రహదారి గుంజలూరు స్టేజి వరకు, చివ్వెంల ఎస్సారెస్పీ కెనాల్ మార్గాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్,సూర్యాపేట ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ



తక్కెళ్లపల్లిరవీందర్‌రావు, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్,డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి,యస్.బి ఇన్‌స్పెక్టర్ శీనివాస్,డీఎస్పీ నాగభూషణం, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సూర్యాపేట రూరల్ సీఐ సోమనారాయణ సింగ్, యస్సైవిష్ణు, సాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ బహిరంగ సభను జయప్రదం చేయండి



నూతనకల్‌లో...

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

ఈనెల 18న ఖమ్మంలో జరిగే బీఆర్‌ఎస్ ఆవిర్భావ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి మంగళవారం కోరారు.విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆదేశానుసారం, సూర్యాపేట మండల పరిధిలోని గ్రామాలలోని,పార్టీ కార్యకర్తలను,యువకులను ఉద్దేశించి, రేపు ఖమ్మంలో జరగబోయే బహిరంగ సభకు, మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతున్నారన్నారు.సభకు నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

తిరుమలగిరి :ఖమ్మం పట్టణంలో బుధవారం జరగనున్న బీఆర్‌ఎస్ ఆవిర్భావ భారీ బహిరంగ సభను తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం గ్రామ గ్రామాల నుండి ప్రజలు వేలాదిగా తరలి రావాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి,ఉపాధ్యక్షులు కందుకూరి లక్ష్మయ్య మంగళవారం కోరారు.దేశ రాజకీయాలకు ఒక కొత్త దశ దిశ ఇవ్వబోతున్న సభ బీఆర్‌ఎస్ బహిరంగ సభ అన్నారు.దేశ ప్రయోజనాల కోసం ఏర్పడిన పార్టీ బీఆర్‌ఎస్ తొలి సమావేశానికి మండలాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నూతనకల్: నేడు ఖమ్మంలో జరిగే బీఆర్‌ఎస్ బహిరంగ సభకి పార్టీ అభిమానులు, ప్రజాసంఘాలు, విద్యార్థులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మున్నమల్లయ్య కోరారు.మండలకేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ ఆదేశాలమేరకు మండలంలోని అన్ని గ్రామాల నుండి వేలాది మంది నాయకులు కార్యకర్తలు తరలొచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలుగౌడ్,జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి,ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, సీనియర్ నాయకులు గాజుల తిరుమల్‌రావు, బిక్కి బుచ్చయ్య, గుగులోత్ బద్దం వెంకట్‌రెడ్డి, మాతంగి ఎల్లయ్య, మిర్యాల చిరంజీవి,బత్తుల విజయ్‌కుమార్, బత్తుల సురేష్, మిర్యాల నరేష్, మొగుళ్ల వెంకన్న పాల్గొన్నారు.

కోదాడరూరల్: బీఆర్‌ఎస్ తొలి బహిరంగసభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పిలుపునిచ్చారు.తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బహిరంగసభకు సంబంధించిన టీషర్ట్‌లను ప్రారంభించి మాట్లాడారు.తెలంగాణ అభివృద్ధి దేశానికి సందేశంగా ఈ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి అమలు చేయని, కనీసంఅమలు చేయడానికి సాహసించని పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసి, విజయవంతం చేశారన్నారు.బహిరంగసభకు ప్రజలు పెద్దఎత్తున తరలొచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పైడిమర్రి సత్యబాబు, కొండ సైదయ్య,బజ్జూరి వెంకటరెడ్డి, హాల్తాఫ్ హుస్సేన్, వెంపటి మధుసూదన్,ఎలక నరేందర్ రెడ్డి,బట్టు శివాజీ నాయక్, ఒంటిపులి శ్రీనివాస్, సాదిక్, బత్తుల ఉపేందర్, లక్ష్మీనారాయణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

చివ్వెంల : ఖమ్మంలో జరిగే బీఆర్‌ఎస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు భూక్యా నాగునాయక్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఉన్న తండాలు,గూడెములను గుర్తించి ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి,గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ పెంచి గిరిజనుల అభ్యున్నతికి కృషి చేస్తున్న కేసీఆర్ కృతజ్ఞతగా బహిరంగసభకు ప్రజలు పెద్దఎత్తున్న తరలిరావాలని కోరారు.



దళిత టీచర్‌పై దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి


నవతెలంగాణ-పెన్‌పహాడ్

నిజామాబాద్ జిల్లాలో కోటగిరి గ్రామంలో టీచర్ మల్లికార్జున్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం మండలకమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.దళితుడైన మల్లికార్జున్ కులం పేరుతో ఘోరంగా అవమానపరిచిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు వెంటనే నమోదు చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఒగ్గుశ్రీను, కనకయ్య, ఆనంద్, వెంకన్న, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఖమ్మం పర్యటన సందర్భంగా రహదారిని పరిశీలించిన ఎస్పీ

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

ఖమ్మంలో ఈ నెల 18వ తేదీన జరగనున్న బీఆర్‌ఎస్ బహిరంగ సభ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా, రహదారులపై భద్రతా చర్యలు తీసుకోవాలని, పోలీసు సిబ్బందినిఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశించారు.ఈ సందర్భంగా టేకుమట్ల నుండి ఖమ్మం వెళ్తున్న జాతీయ రహదారి-365 పై భద్రతా చర్యలను ఆయన మంగళవారం పరిశీలించారు. జిల్లా మీదుగా వీఐపీలు ,అధికారులు, నాయకులు ఇతర జిల్లాలకు సంబంధించిన ప్రజలు సభకు హాజరయ్యే అవకాశం ఉన్నదన్నారు.వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుందని, కావున రహదారులపై భద్రత చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలో అనుకూలమైన రోడ్ల మళ్లింపులు ఉంటాయని తెలిపారు.ప్రజలు, వాహనదారులు సభకు వెళ్లేవారు,పోలీసువారికి సహకరించి పోలీసు వారి సూచనలు పాటించాలని తెలిపారు.అత్యవసర సమయాల్లో డయల్ 100కు ఫోన్ చేసి పోలీస్ సేవలను పొందవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి,స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సూర్యాపేట రూరల్ ఎస్సై సాయిరాం, చివ్వెంల ఎస్సై విష్ణు, సిబ్బంది పాల్గొన్నారు.





ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలకు వ్యవసాయ సీజన్ పూర్తి కావడంతో కూలీలందరూ సుదూర ప్రాంతాలకు వలసలు పోతున్నారని, వెంటనే ప్రభుత్వం ఉపాధిహామీ పనులను యుద్ధ ప్రతిపాదికన ప్రారంభించి వలసలను వారించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. మంగళవారం మండలపరిధిలోని గణపవరం,తొగర్రాయి గ్రామాల్లో పర్యటించి కూలీలతో మాట్లాడారు.ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ వ్యవసాయ కూలీల వలసలు నివారించేందుకు వచ్చిన చట్టమే ఉపాధిహామీ చట్టమన్నారు .ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు.ఉపాధిలో రోజుకు 600 కూలి, ఏడాదికి 200 రోజులపాటు పనికల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు వెలది పద్మావతి, జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, జిల్లా కమిటీ సభ్యులు అరే రామకృష్ణారెడ్డి, కూలీలు రంజాన్‌బీ, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు కోలపూడి దయాకర్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో మంగళవారం పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితుడమే చేరామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ములకలపల్లి రాంబాబు,ఠాగూర్, సతీష్, జింకల నర్సింహారావు, సైదమ్మ,రాంబాబు, లింగం రవి పాల్గొన్నారు.



ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణ పరిధిలోని గోవిందపురం కాలనీలో మంగళవారం వంగవీటి మోహనరంగా యూత్ ఆధ్వర్యంలో మహిళలకు మంగళవారం ముగ్గులపోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో మొత్తం 60 మంది పాల్గొనగా ఐదుగుర్ని విజేతలుగా కోతి సాయి శరణిరెడ్డి ఎంపిక చేశారు.విజేతలకు మూడో వార్డు కౌన్సిలర్ సంపత్‌రెడ్డి, కౌన్సిలర్ వేముల వరలక్ష్మీ, ఎస్‌వీ చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ కోతి సాయిశరణిరెడ్డి బహుమతులు ప్రదానం చేశారు.పోటీల్లో పాల్గొన్న వారందరికి రాయల వెంకటేశ్వర్లు కన్సోలేషన్ బహుమతులు ప్రదానం చేశారు.

వేముల రోహిత్ వర్ధంతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు గడచిన ఏడేండ్ల కింద మరణించిన రోహిత్ వేముల ఏడవ వర్ధంతిని కేవీపీఎస్ ఆధ్వర్యంలో నేరేడుచర్లలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు పూలమాలలేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న సమయంలో మతోన్మాద శక్తులు ఏబీవీపీ ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార శక్తులు రోహిత్ చేస్తున్న సామాజిక ఉద్యమాలు దళితుల హక్కులపై పోరాడుతున్న రోహిత్ పై తప్పుడు కేసులు పెట్టించి జైలులో పెట్టించారని, కాలేజీకి రాకుండా నిర్బంధాలు, దాడులు, దౌర్జన్యాలు చేశారని, తను మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పురికొల్పారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన ఆత్మహత్య మనువాదుల మతోన్మాదుల కుట్రకై బలైపోయాడని, విశ్వ విద్యాలయాల్లో బిజెపి ఏబీవీపీ నాయకులు కుట్రలు పన్ని అనేకమంది విద్యార్థి నాయకుల పై తప్పుడు కేసులు పెట్టించారని, మనువాద మతోన్మాద విధానాలపై ప్రజలు ప్రజాతంత్ర వాదులు సానుభూతిపరులు కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. కుల వివక్ష, అమానుషం కులరక్కసి కోరల్లో విశ్వవిద్యాలయాల్లో బిజెపి ఏబీవీపీ శక్తులు పెంచి పోషిస్తున్నాయని వీటికి వ్యతిరేకంగా మేధావులు కవులు కళాకారులు ఉద్యమకారులు స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో



కెవిపిఎస్ మండల కార్యదర్శి దొరేపల్లి వెంకటేశ్వర్లు కెవిపిఎస్ మండల ఉపాధ్యక్షులు కోదాటి సైదులు , కుంకు తిరుపతయ్య, గుర్రం ఏసు, వేముల రవి, ఐలా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడినల్లగొండ జిల్లా సదస్సును జయప్రదం చేయండి



నవతెలంగాణ-కోదాడరూరల్

ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా సదస్సును జయప్రదం చేయాలని మహజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఏపూరి రాజు మాదిగ కోరారు.మంగళవారం పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల కళాశాలలో ఎంఎస్‌పీ,ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి పిడమర్తి వెంకట్రావు మాదిగ సభాధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపూరిరాజుమాదిగ మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధతకు గడిచిన రెండున్నర దశాబ్దాలుగా మహా జననేత మన్నక్రిష్ణ మందకృష్ణమాదిగ నాయకత్వంలో మాదిగలు, ఉపకులాలు అలుపెరగని పోరాటాలు చేస్తున్న విషయం తెలిసిందేనన్నారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజులలో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి నేటికి 9 ఏండ్లు దాటినా వర్గీకరణ చేయకుండా మోసం చేస్తుండడాన్ని ఖండిస్తూ మాదిగలను మరో పోరాటానికి సిద్ధం చేయడానికి ఈనెల 19 న చిట్యాల మండలకేంద్రంలో జరిగే జిల్లా సదస్సుకు నియోజకవర్గం నుండి ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, యలమర్తి రాము, ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి పిడమర్తి వెంకట్రావు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బల్గూరి రోశయ్య, పిడమర్తి చిన్న వెంకట్రావు,ఎమ్మార్పీఎస్ పట్టణ నాయకులు ఏపూరి సత్యరాజు మాదిగ, సోమపంగు సురేష్, చుక్క గోపి, కాంపాటి ప్రసాద్, మీసాల సుధాకర్ పాల్గొన్నారు.



జాతర పనులు ప్రారంభం

నవతెలంగాణ-సూర్యాపేట

మంత్రి జగదీష్ రెడ్డి సహకారంతో ఫిబ్రవరి 5 నుండి 9 వరకు జరుగు లింగమంతుల స్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగా కుండా మున్సిపాల్టీ నుండి గుట్ట కింది భాగంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ తెలిపారు.మంగళవారం స్థానిక దురాజ్‌పల్లి జాతర సందర్భంగా గుట్ట చుట్ట ప్రక్కల గల ఖాళీ స్థలాలు, కంప,పిచ్చి మొక్కలు తొలిగించుట,లెవెలింగ్ చేయించు పనులను కొబ్బరి కాయ కొట్టి ఆమె ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి.రామానుజులరెడ్డి,4 వ వార్డు కౌన్సిలర్ జటోతులక్ష్మి మకట్‌లాల్ ,ఈఈ జీకేడీ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, జానియర్ అసిస్టెంట్లు ఎండిగౌసుద్దీన్,ఎస్ఎస్ఆర్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గల్లంతైన యువకుడిని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన మామిడి కళ్యాణ్‌చక్రవర్తి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం హైదరాబాదులో చేస్తూ ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా అనంతారం గ్రామానికి శనివారం సాయంత్రం తన నివాసం చేరుకుని తల్లి దండ్రులతో సరదాగా ఉండి ఆదివారం తన స్నేహితునితో బహిర్భూమికి వెళ్లి గల్లంతైన విషయం విధితమే.మూడు రోజుల నుండి బంధుమిత్రులు, పోలీసు బృందం,రెవెన్యూ అధికారులు గాలింపు చర్యలు చేపట్టగా సాగర్ ఎడమ కాలువ అగ్రహారం రిజర్వాయర్‌లో మంగళవారం రోజున శవమై తేలాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీస్ వారు సూర్యాపేట ఏరియాస్పత్రికి తరలించామని ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.

ప్రతి పేదవాడికి ధైర్యం ఇచ్చేందుకే పాదయాత్ర

- **టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి**

నవతెలంగాణ-సూర్యాపేట

రాజకీయ లబ్ది కోసం పాదయాత్రలు చేపట్టడం లేదని, కేవలం ప్రజల కోసమే పాదయాత్రలు చేస్తున్నామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక జె ఫంక్షన్ హాల్‌లో జరిగిన నియోజకవర్గ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేతృత పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు.బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు వీఆర్ఎస్ ఇవ్వడానికి సిద్ధపడ్డారని తెలిపారు.ఎన్నికలు వస్తే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు డబ్బుల సంచులతో ప్రజల వద్దకు వస్తున్నారని,



వారిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రజలకు సేవ చేయడానికి తన రక్తపు చివరి బొట్టు వరకు ముందుంటానని పేర్కొన్నారు. తనకు ఎవరు గాడ్ ఫాదర్లు లేరని ప్రజలే తనకు గాడ్ ఫాదర్లు అని చెప్పారు. బంగారు తెలంగాణ పేరుతో అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్‌కు ఆయన కుటుంబమే బంగారు తెలంగాణగా మారిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షఫీఉల్లా, వెలుగు వెంకన్న, ఎడ్ల గంగాభవాని వీరమల్లుయాదవ్, నాయకులు గోదాల రంగారెడ్డి, గట్టు శ్రీను,నామా ప్రవీణ్, పిల్లల రమేష్ నాయుడు, సైదిరెడ్డి, స్వామి నాయుడు, దేవేందర్, ఫారూఖ్,అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతుసంఘం సభ్యత నమోదు ప్రారంభం

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని చిల్పకుంట్లలో తెలంగాణ రైతుసంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కందాల శంకర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర చెల్లించే విధంగా రైతు సంఘం పోరాడు తున్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు



కూసు సైదులు, మండలనాయకులు సామ సురేందర్‌రెడ్డి, సామవెంకట్‌రెడ్డి, కట్ట సత్యనారాయణరెడ్డి, బాలగాని సోమయ్య, సుంకిరెడ్డి జనార్దన్‌రెడ్డి, జటంగి లింగయ్య, తొట్ల లక్ష్మయ్య, కూసు వెంకన్న, కూసు రామచంద్రు ,కూసు భిక్షం పాల్గొన్నారు.